


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 16 ఏప్రిల్ 2025 13 పేజీలు




# కొనుగోలు కేంద్రాలలో కర్షకుల కష్టాలు

## - వసతులు లేని కొనుగోలు కేంద్రాలు

సూర్యముస్తాబాద్

ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను అమ్ముకోవ డానికి రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ధాన్యాన్ని రైతులు దళారులకు అమ్ము కోకుండా ఉండేందుకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు కరువయ్యాయి. 2లో

# భూ భారతీపై ప్రజలకు అవగాహన కల్పించాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం రూపొందించిన భూభారతి చట్టంపై సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అభిప్రాయాలను క్రోడీకరించి భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందించిందని అన్నారు. భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సదస్సుల ఏర్పాటుకు ప్రణాళికలు (మిగతా 2లో)



### గురుకుల పాఠశాలలో

# విద్యార్థులకు అస్వస్థత

- ముప్పై మంది విద్యార్థులకు వాతావరణ మార్పులతో డీహైడ్రేషన్‌తో జ్వరం
- సోషల్ వెల్ఫేర్ గురుకులంలో అపరిశుభ్రతతో ఆసుపత్రి పాలు..
- ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

సూర్య కోరుట్ల ప్రతినిధి

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని కల్లూర్ రోడులోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ముప్పై మంది విద్యార్థులు అస్వస్థతకు లోనయ్యారు. సోమవారం రాత్రి నుండి పిల్లలకు డిహైడ్రేషన్తో అస్వస్థత లోను కాగా కోరుట్ల ప్రభుత్వ అసుపత్రికి తరలించారు.వీరితోపాటు మరికొంతమంది విద్యార్థులు కూడా అస్వస్థతకు లోనయ్యారు. పరిశుభ్రత లేకపోవడం వల్ల వైరల్ ఫీవర్ వల్ల అస్వస్థతకు లోనయినట్టు వైద్య అధికారులు చెపుతున్నారు.పిల్లలకు జ్వరం,నీరసం కావటంతో పాఠశాల వద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేశారు, కాగా పలువురు విద్యార్థులను కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, ఇసం తెలుసుకున్న కోరుట్ల ఎమ్మెల్యే (మిగతా 2లో)





### వేసవి కాలంలో త్రాగునీటికి

# ఇబ్బంది లేకుండా చర్యలు..

## - కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సూర్య పెద్దపల్లి ప్రతినిధి



వేసవి కాలంలో త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వేసవి కాలంలో (మిగతా 2లో)

### నిబంధనల ప్రకారం లబ్ధిదారుల ఎంపికకు

# కట్టుదిట్టమైన కార్యాచరణ

సూర్య రాజన్న సిరిసిల్ల

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
- ఏప్రిల్ 17 లోగా గ్రామాలకు, వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల అలాట్మెంట్ పూర్తి చేయాలి
- ఏప్రిల్ 21 లోపు ఇందిరమ్మ కమిటీల నుంచి లబ్ధిదారుల జాబితా సేకరించాలి
- ఏప్రిల్ 22 నుంచి ఏప్రిల్ 30 వరకు ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన దరఖాస్తుల తుది పరిశీలన

2లో



# కొనుగోలు కేంద్రాలలో కర్షకుల కష్టాలు

**సూర్య,ముస్తాబాద్**

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సరియైన వసతులు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి సంవత్సరం రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నప్పటికీ వాటికి తగ్గ వసతులపై శ్రద్ధ పెట్టడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను గ్రామ శివారు ప్రాంతంలో ఏర్పాటు చేస్తుండదం వల్ల చెట్ల నీడ సౌకర్యం లేకపోవడంతో కొనుగోలు నిర్వాహకులతో పాటు రైతులు కూడా ఎండలోనే ఉండాల్సిన పరిస్థితి నెల కొంది అన్నారు. ప్రస్తుతం వేసవి కాలం కావడంతో ఎండలు తీవ్రంగా ఉండడంతో వడదెబ్బకు గురి అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ప్రతి సంవత్సరం తాగునీరు, నీడ సౌకర్యం కల్పించాలని కోరుతున్నప్పటికీ ఎవరు పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఫస్ట్ ఎయిడ్ కిట్,సేడ్ నెట్,కనీస వసతులు కల్పించాలని రైతుల కోరుతున్నారు.



# నిబంధనల ప్రకారం లబ్ధిదారుల ఎంపికకు కట్టుదిట్టమైన కార్యాచరణ

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిబంధనల ప్రకారం లబ్ధిదారుల ఎంపికకు కట్టుదిట్టమైన కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.మంగళవారం సమీ కృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఇందిరమ్మ ఇండ్ల పథకం పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో ఎటువంటి పొరపాట్లు ఉండటానికి వీలు లేదని, మనకు వచ్చిన దరఖాస్తులలో అత్యంత నిరుపేదలకు మాత్రమే మొదటి విడతలో ఇండ్లు మంజూరు చేయాలని, మన జిల్లాలో రెండు నియోజకవర్గాలకు కలిపి మొత్తం 7000 ఇండ్లు మొదటి విడతలో నిర్మిస్తున్నామని కలెక్టర్ సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు పై పలు సూచనలు చేశారని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రభుత్వం మంజూరు చేసిన 3,500 ఇండ్లలో పైలెట్ ప్రాజెక్టు కింద మండలాలు ఎంపిక చేసిన గ్రామాలలో కొన్ని ఇండ్లు మంజూరు చేశామని, మిగిలిన ఇండ్లను గ్రామాలు, మున్సిపల్ వార్డుల వారీగా మంజూరు చేసేందుకు అలాట్మెంట్ తయారు చేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు అర్హత ఉండి ఇంటి స్థలం ఉన్న దరఖాస్తుల సంఖ్య ప్రాతిపదికగా సదరు గ్రామాలకు, వార్డులకు ఇండ్ల కేటాయింపు ఏప్రిల్ 17 లోగా పూర్తి చేయాలని అన్నారు. అనంతరం గ్రామాలు, వార్డులలో ఇందిరమ్మ కమిటీలతో సమావేశం నిర్వహించి, అర్హుల జాబితాలో నుంచి మొదటి విడత మంజూరు చేసేందుకు గ్రామానికి అలాట్మెంట్ చేసిన ఇండ్ల సంఖ్యకు లబ్ధిదారుల ఎంపిక చేయాలని కలెక్టర్ సూచించారు. ఏప్రిల్ 21 లోపు ఇందిరమ్మ కమిటీల నుంచి ప్రతి గ్రామానికి/ వార్డుకు అలాట్ చేసిన ఇందిరమ్మ ఇండ్ల కు లబ్ధిదారుల జాబితా వివరాలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఎక్కడైనా ఇందిరమ్మ కమిటీల నుంచి సమాచారం రాకపోతే సంబంధిత ఎమ్మెల్యేతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ ఎంపీడీఓ లకు సూచించారు. ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్ల లబ్ధిదారులకు ప్రత్యేక అధికారి, ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి బృందంగా ఏర్పడి ఏప్రిల్ 22 నుంచి ఏప్రిల్ 30 వరకు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలని, ఎవరైనా అనర్హులు ఉంటే జాబితా నుంచి తొలగించాలని అన్నారు. మే 2,2025 న ప్రతి గ్రామంలో అర్హుల జాబితా అతికిస్తామని, జిల్లా ఇంఛార్జి మంత్రి వర్యుల తుది ఆమోదంతో మే 5 తరువాత ఇందిరమ్మ ఇండ్లు మంజూరి పత్రాలు పంపిణీ మండల కేంద్రాలకు అందించడం జరుగుతుందని అన్నారు. మండలాల వారిగా స్థానిక ప్రజాప్రతినిధుల సమయం తీసుకుని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీకి ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ కమిటీ లో నుంచి జాబితా తెచ్చుకునే అంశంలో అధికారులు, ఆర్డీఓ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధిదారులకు నాలుగు దశలలో సహాయం అందుతుందని, బేస్మెంట్ పూర్తయితే 1లక్ష రూపాయలు, లెంటల్ లెవెల్ పూర్తయితే 1లక్ష , స్లాబ్ నిర్మాణం జరిగినప్పుడు 2 లక్షలు, ఇంటి నిర్మాణం మొత్తం పూర్తయిన తర్వాత 1 లక్ష చొప్పున మొత్తం 5 లక్షల రూపాయల ప్రభుత్వం నుంచి విడుదల చేయడం జరుగుతుందని అన్నారు . మన జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద మండలాల్లో ఎంపిక చేసిన గ్రామాలలో 1023 ఇండ్లు మంజూరు చేశామని, వీటిలో 282 ఇండ్లు మాత్రమే ఇప్పటివరకు మార్క్ చేయడం జరిగిందని, పెండింగ్ లబ్ధిదారులతో చర్చించి ఇండ్ల నిర్మాణం త్వరగా ప్రారంభించేలా చూడాలని, ముందస్తుగా నిధులు ఇబ్బందులు ఉన్నవారికి స్వశక్తి మహిళా సంఘాల ద్వారా రుణం అందించి పనులు ప్రారంభించాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారి రాధా భాయి, పిడి. హౌసింగ్ శంకర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి , జడ్పీ సీఈఓ వినోద్ కుమార్, మండల ప్రత్యేక అధికారులు ఎంపిడిఓలు, పాల్గొన్నారు.

# భూ భారతిపై ప్రజలకు అవగాహన కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి)

సిద్ధం చేయాలని ఆదేశించారు.17వ తేదీ నుంచి ప్రతి మండలంలో భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాల నిర్వహణకు షెడ్యూల్ రూపకల్పన చేయాలన్నారు.ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో భూ భారతి చట్టంపై ప్రజలకు సలహాలు, సూచనలు ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై రెవెన్యూ అధికారులు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. సదస్సుల నిర్వహణలో భాగంగా క్షేత్ర స్థాయిలో ప్రజల నుండి వచ్చే విజ్ఞప్తులను స్వీకరించాలని అన్నారు. వేసవి దృష్ట్యా అవగాహన సదస్సుల వేదికల వద్ద సరైన ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ అన్ని మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు.

## వేసవి కాలంలో త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు..

(మొదటి పేజీ తరువాయి)

త్రాగు నీటి సరఫరా పై అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి కాలంలో ఎక్కడ త్రాగు నీటి సరఫరా కొరత రాకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎక్కడ త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడవద్దని కలెక్టర్ తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా తప్పనిసరిగా ఉండాలని, అవసరమైన చోట తాత్కాలిక ప్రత్యామ్నాయ పనులు చేపట్టుటకు ప్రతిపాదనలు సమర్పిస్తే నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ పూర్ణ చందర్ రావు, ఇంట్రా ఈఈ గంగాధర శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో విద్యార్థులకి అస్వస్థత

(మొదటి పేజీ తరువాయి)



కల్వకుంట్ల సంజయ్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి విద్యార్థులను పరామర్శించారు, పిల్లల ఆరోగ్యానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు, వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో అపరిశుభ్రత వల్లే పిల్లలకు అనారోగ్యం చేసిందని తెలుస్తుంది. వాతావరణ మార్పుల వల్ల విద్యార్థులు అస్వస్థతకు లోను కావడం జరిగిందని కొంతమంది విద్యార్థులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు జిల్లా వైద్యాధికారి ప్రమోద్ తెలిపారు, పిల్లల ఆరోగ్యం నిలకడగా ఉందని ఆయన వివరించారు.

# కాంగ్రెస్ పార్టీలో నా స్థానం ఏంటి

## - నాలుగు దశబ్దాలుగా పార్టీ కోసం పని చేస్తున్నా
## - మాజీ మంత్రి జీవన్ రెడ్డి వ్యాఖ్యలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన, బీ ఆర్ ఎస్ హయాంలో 10 ఏళ్ళు ఒంటరి పోరాటం చేసిన ఇప్పుడు పార్టీలో నా స్థానం, నా సీనియారిటి ఏంటి అని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాలలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ పార్టీలో, నా సీనియారిటికీ స్థానం ఏమిటనే భావన నాలో ఉందన్నారు. పీసీసీ అధ్యక్షుడు హోదాలో రేవంత్ రెడ్డి, సీఎల్పి నేతగా భట్టి విక్రమార్క ఎంత పోరాడరో శాసన మండలిలో ఏకైక సభ్యుడిగా నేను అంతే పోరాటం చేశానని నేనేమి తక్కువ కాదని తేల్చి చెప్పారు. 2014 లో బీఆర్ఎస్ ప్రభంజనంలో తట్టుకుని జగిత్యాల నుంచి ఎమ్మెల్యే గా గెలవడమే కాకుండా ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ ఉమ్మడి 3 జిల్లాల్లో ఏకైక కాంగ్రెస్ ఎమ్మెల్యేగా పని చేసి పార్టీ పటిష్టతకు పాటుపడ్డనని జీవన్ రెడ్డి అన్నారు. 2019 లో మార్చి వరకు 6 ఏళ్ళు శాసన మండలిలో ఏకైక కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా బీఆర్ఎస్ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం చేశాననీ గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీలో నాకన్న సీనియర్ ఎవరూ లేరని, ఇప్పుడు ఉన్న వారిలో వి.హన్మత రావు ఒక్కరే నాకన్న సీనియర్ అనీ



పేర్కొన్నారు. జానారెడ్డి కూడా నాతర్వాత 4 సంవత్సరాలకు కాంగ్రెస్ పార్టీలో చేరారని చెప్పారు. పార్టీకి ఎప్పుడు నేను వ్యతిరేకంగా మాట్లాడలేదని, పార్టీ బలోపేతం కోసమే పనిచేస్తున్నానని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ మారుతారనే ప్రచారం జరుగుతోందని విలేకరుల ప్రశ్నకు 40 ఏళ్లుగా పార్టీకోసం పని చేస్తున్న నా స్థానం ఏంటిదని అడుగుతున్న అంతే కానీ నేనెందుకు పార్టీ మారుతానని ఎదురు ప్రశ్న వేశారు.సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్,కొత్త మోహన్, గాజుల రాజేందర్,మసర్తి రమేష్,ధర రమేష్,బీరం రాజేష్,రజినీకాంత్, మహిపాల్, పిప్పరి అనిత, వల్లెపు మొగిలి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
## - ధాన్యం కొనుగోలు పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో యాసంగి పంట ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. మంగళ వారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ , అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి ధాన్యం కొనుగోలు పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,యాసంగి మార్కెటింగ్ సీజన్ లో రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రతిపాదించిన 240 కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటి వరకు 119 ఐకెపి, 21 పాక్స్, 7 మెప్మా, 1 డి .సి.ఎం.ఎస్. మొత్తం 148 కేంద్రాలను ఓపెన్ చేశామని, మరో రెండు రోజుల వ్యవధిలో మిగిలిన 92 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల కు రైతులు తీసుకుని వచ్చే ధాన్యం తేమ శాతం , ఇతర ప్రమాణాలను చెక్ చేసి ఎఫ్.ఏ.క్యు ఉన్న ధాన్యం మద్దతు ధర పై కొనుగోలు చేసి ఓ.పి.ఎం.ఎస్.లో ఎంట్రీ చేయాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్రక్ షీట్స్ ప్రకారం సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని, ఎక్కడైనా రైస్ మిల్లర్లు ధాన్యం దించుకొని పక్షంలో ఇంటర్మీడియట్ గోదాము లకు తరలించాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో ఉన్న ఖాళీ గోదాము లను సమీపంలో గల కొనుగోలు కేంద్రాలకు ట్యాగ్ చేయాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి మండలం సమీపంలో గల గోదాములను ధాన్యం భద్ర పరిచేందుకు హైర్ పద్ధతిలో తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో డిఆర్డిఓ శేషాద్రి, డిఏఓ అఫ్జలి బేగం, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, పౌర సరఫరాల శాఖ అధికారులు రజిత, వసంత లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పక్కా కార్యాచరణ అమలు

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా - ప్రధాన కూడళ్లలో, అప్రోచ్ రోడ్డుల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు**
**- ప్రమాదాల నివారణకు రబ్బర్ స్ట్రిప్స్, రేడియం స్టిక్కర్లు, సైన్ బోర్డులు ఏర్పాటు**
**- అవసరమైన రహదారులకు రోడ్డు మరమ్మత్తు చర్యలు చేపట్టాలి**
**- రహదారులకు ఇరువైపులా పెద్దగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించాలి**



**సూర్య రాజన్న సిరిసిల్ల**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశాన్ని మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో నిర్వహించారు.ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన కూడళ్లలో, అప్రోచ్ రోడ్డుల వద్ద స్పీడ్ బ్రేకర్లు లేనందున అధిక సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్నాయని, అలాంటి ప్రదేశాల్లో రబ్బర్ స్ట్రిప్స్, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయుటకు పార్కింగ్ స్థలాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేసి సంబధిత అధికారులకు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రమాదాల నివారణకు ప్రస్తుతం రేడియం స్టిక్కర్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రోడ్లపై వ్యూ అంతరాయం కలగకుండా పిచ్చి మొక్కలు పూర్తిస్థాయిలో తొలగించాలని, పెద్దగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించాలని, ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాల్లో రేడియం సైన్ బోర్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గుతూ రావాలని, దాని కోసం అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని అంతర్గత ప్రాంతాల్లో జరిగే ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని రోడ్డు మరమ్మత్తు ప్రాంతాల్లో శ్రద్ధ వహించాలని, అవసరమైన చోట డివైడర్లు స్పీడ్ బ్రేకర్లు,స్పీడ్ కంట్రోల్ సోలార్ లైట్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.రోడ్డు భద్రతా ప్రమాణాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. సరుకు రవాణా వాహనాలు ఆటోలకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని, జిల్లాలోని ప్రతి విద్యాసంస్థలో రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.హెల్మెట్ ధరించకపోవడం, త్రిబుల్ రైడింగ్, మద్యం తాగి వాహనం నడపడం, సీట్ బెల్ట్ ధరించడం మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, అతివేగం వంటివి ప్రమాదకరమని, చట్ట ప్రకారం నేరమని ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ జిల్లా పరిధిలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే తంగళ్ళపల్లి, తిప్పాపూర్ Xరోడ్, గంభీరావుపేట్, కోనరావుపేట ముస్తాబాద్, చందుర్తి, బోయినపల్లి, కోదురుపాక జంక్షన్ వంటి 13 ప్రదేశాల్లో బ్లాక్ స్పాట్‌లకు గుర్తించి అక్కడ రోడ్ సేఫ్టీ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమా వేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్ & బీ ఈ.ఈ. వెంకట రమణయ్య, జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్, మున్సిపల్ కమిషనర్లు, సమ్మయ్య, పి.అర్. ఈఈ సుదర్శన్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు, ఆర్.టి.సి.అధికారులు, నేషనల్ హైవేస్, రీజినల్ ట్రాన్స్పోర్ట్ కమిటీ మెంబర్ సంగీతం శ్రీనాథ్, అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలపై పటిష్ట నిఘా పెట్టాలి

**- డయల్ 100 కాల్స్ కు వెంటనే స్పందించి, పరిష్కరించాలి**
**- స్టేషన్ పరిధిలోని రౌడి షీటర్స్‌పై నిఘా ఉంచుతూ తరచు తనిఖీ చేయాలి**
**- పోలీస్ స్టేషన్, ఎగువ మానేర్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**

**సూర్య గంభీరావుపేట**

గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలపై పటిష్టనిఘా పెట్టాలని జిల్లా ఎస్పీ మహేష్ బిగితే పేర్కొన్నారు. మంగళవారం గంభీరావుపేట పోలీస్ స్టేషన్ అకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో 5S అమలు తీరు, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది యొక్క వివరాలు అడిగి తెలుసుకుని, రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాలు క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం స్టేషన్ పరిధిలో పెండింగ్లో ఉన్న కేసులు,నమోదు అవుతున్న కేసుల వివరాలు, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై అధికారు లను





అడిగి తెలుసుకొని,పెండింగ్లో ఉన్న కేసులపై రివ్యూ చేశారు.

**- అనంతరం ఎస్పి మాట్లాడుతూ**

ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పోలీస్ విధులు ఉండాలన్నారు.పోలీస్ అధికారులు, సిబ్బంది స్టేషన్ పరిధిలోని గ్రామాలు,వార్డులు పర్యటిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలని అధికారులకు సూచించారు.డయల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది, అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని సమస్యలు పరిష్కరించాలని అన్నారు. పెట్రోలింగ్ సమయంలో స్టేషన్ పరిధిలోని చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని,రౌడి షీటర్స్, హిస్టరీ షీటర్స్,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా కఠినతరం చేయాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి, అక్రమ ఇసుక రవాణా, పిడియస్ రైస్ అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై నిఘా పటిష్టం చేస్తూ గంజాయి నివారణకు పకడ్బందీగా చర్యలు చెపడుతు, గంజాయి వలన కలుగు అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు. అనంతరం నర్మాల గ్రామంలోని ఎగువ మానేరు జలాశయంను సందర్శించారు. ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ శ్రీనివాస్ గౌడ్ ఎస్.ఐ ప్రేమనందం, సిబ్బంది ఉన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన

**సూర్య, వేములవాడ**



అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అగ్నిమాపక సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలను అగ్నిమాపక అధికారి అనిల్ తెలియజేశారు. ఫాంప్లెట్లు పంచి, అగ్ని ప్రమాద, నివారణ, నియంత్రణ చర్యల గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారత్నం, ఉపాధ్యాయులు మల్లేశం, రవీందర్, కోటేశ్వర్, సలాం, బాలకృష్ణ, హమీద్, శ్రీలత, స్వరూప అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

**- డాక్టర్ రజిత**

**సూర్య బోయినపల్లి**



కలెక్టర్ ఆదేశాలతో బోయినపల్లి మండలంలోని కోదురుపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో రికార్డులను, మందులను పరిశీలించి సిబ్బందికి సమయపాలన పాటించాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ రేణు ప్రియాంక, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## స్లీపర్ స్కావెంజర్స్‌ల సమస్యలను పరిష్కరించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రభుత్వ పాఠశాల స్లీపర్ స్కావెంజర్స్ కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.గత 8 నెలల నుండి జీతాలు రాక బయట వాళ్ల దగ్గర అప్పులు చేసి కుటుంబాన్ని పోషించుకోవడం జరుగుతుందని,ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన తర్వాత అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసి నియమించినటువంటి స్వీపర్స్ అండ్ స్కావెంజర్స్ జీతాలు రాక నెలలు తరబడి అప్పులు చేసి కుటుంబాన్ని పోషించుకోవడం జరుగుతుందన్నారు. తెలంగాణలో అన్ని జిల్లాలలో జీతాలు జమ చేయడం జరిగిందని, సిరిసిల్ల జిల్లాలో 8 నెలల 15 రోజుల జీతాలు ప్రభుత్వం చెల్లించాలనీ ఇప్పటి వరకు చెల్లించకుండా గత నాలుగు సార్లు వినతి పత్రం ఇచ్చినప్పటికీ మా సమస్య పరిష్కారం కాలేదని వెంటనే వారిని ఆదుకోవాలని జిల్లా కన్వీనర్ మీసం లక్ష్మణ్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాజు, నరసవ్వ, లతా, నడిబొట్టు లక్ష్మి, లతా మల్లేశం, దేవయ్య రజిత, లావణ్య, ప్రమీల, ఇందిరా జ్యోతి, తేజస్విని రాజేశ్వరి, నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వాహనాల ధ్వంసం


**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని వాసుదేవ టవర్ వద్ద మంగళవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అతి వేగంగా వచ్చిన స్విఫ్ట్ డిజైర్ కారు ఇన్నోవా వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో అదుపుతప్పిన ఇన్నోవా అక్కడ నిలిపి ఉన్న పలు వాహనాలపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో పలు వాహనాలు తీవ్రంగా ధ్వంసమైయ్యాయి. అదృష్టవశాత్తు వాహనాల్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. స్థానికుల సమాచారం ప్రకారం, స్విఫ్ట్ డిజైర్ వాహన దారుడు మద్యం మత్తులో ఉన్నట్టు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదంతో ట్రాఫిక్‌కు స్వల్ప అంతరాయం కలిగింది.

## చలో వరంగల్ రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లిలో ఏప్రిల్ 27న జరిగే చలో వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ సభ పోస్టర్ను మంగళవారం సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు తోట ఆగయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీర్నపల్లి మండల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు వేలాది మంది తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, సెస్ డైరెక్టర్ మల్లేశం, యూత్ మండల అధ్యక్షుడు దేవరాజు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంపై విస్తృత ప్రచారం కల్పించాలి

## - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

తెలంగాణ ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రభుత్వం నూతనంగా తీసుకుని వచ్చిన భూ భారతి ఆర్వోఆర్ చట్టంపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ భూ భారతి చట్టం అమలుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిఎం ప్రజావాణి దరఖాస్తులను ఇక నుంచి ప్రతి వారం స్క్రూటినీ చేయడం జరుగుతుందని, వాటి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ భారతి చట్టంపై తహసిల్దారులు రెవెన్యూ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు.



భూ భారతి చట్టం యొక్క గెజిట్, రూల్స్ ను రెవెన్యూ శాఖ లో ప్రతి అధికారి తెలుసుకోవాలని అన్నారు. భూ భారతి చట్టంలో రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని అన్నారు. భూ పరిధి చట్టం ప్రకారం ఇకపై రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ చేసే సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి అవుతుందని అన్నారు. వాటికీ సంబంధించిన షెడ్యూలు, వెన్యూ లను తయారు చేసుకోవాలని అన్నారు.ప్రతి రోజు కనీసం 2 అవగాహన కార్యక్రమాలు జరగాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు, ఇతర ప్రజలు ఈ సమావేశాలకు హాజరయ్యేలా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. జగిత్యాల జిల్లాలో భూ భారతి చట్టం అమలుకు అధికారులు సన్నద్ధం కావాలని, ప్రజల భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట కార్యాచరణ రూపొందించాలని అన్నారు. ప్రస్తుతం మన వద్ద పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వ భూముల ఫెన్సింగ్, మార్కింగ్ ప్రక్రియను తహసిల్దార్‌లు పూర్తి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత, రెవెన్యూ డివిజన్ అధికారులు మధు సుధన్, జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓ లు,తహసిల్దార్లు, సంబంధిత ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అవమానిస్తూ రాజ్యాంగాన్ని బిఆర్ఎస్, బిజెపిలు కించపరుస్తున్నారు

**సూర్య కోరుట్ల రూరల్**

కోరుట్ల నియోజకవర్గం చిన్న మెట్పల్లి గ్రామంలో జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు ఆదేశాలమేరకు కోరుట్ల మండల నాయకుల ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా టిపిసిసి నాయకులు జువ్వాడి కృష్ణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిపిసిసి నాయకులు జువ్వాడి కృష్ణరావు మాట్లాడుతూ బిజేపి అంబేద్కర్‌ను అవమానిస్తూ, రాజ్యాంగాన్ని కించపరిచేలా బీజేపీ-ఆర్ఎస్ఎస్‌లు ఏవిధంగా వ్యవహరిస్తున్నాయో ప్రజలకు తెలియజేస్తామన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా, అంబెడ్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారని జువ్వాడి అన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి



అయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజేపి రాజ్యాంగాన్ని అవమానిస్తూ రాజ్యంగా స్ఫూర్తిని దెబ్బ తీస్తూ అప్రజాస్వామ్య పాలనా సాగిస్తుంది. నేడు పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరడం లేదని, ప్రధానికి పేద ప్రజలకంటే బడా బాబులే ముఖ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి నాయకులు జువ్వాడి కృష్ణ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమట్ల సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్, బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్, కిషన్ సేల్ అధ్యక్షుడు బొల్లె నర్సయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు మంథని గంగ నర్సయ్య, బిసి సెల్ మండల అధ్యక్షులు మొక్కెర లింబాద్రి, చిన్న మెట్పల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆర్మూర్ గంగాధర్, సింగిల్ విండో డైరెక్టర్ అనంతరెడ్డి డైరెక్టర్ రాజేందర్ రెడ్డి, ధర్మారం గ్రామ కమిటీ అధ్యక్షులు రంజిత్, పల్లెపు అశోక్, మహేష్, నాగులపల్లి జైరెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, జై రెడ్డి, లింగారెడ్డి తీట్ల నర్సయ్య, రాసమల్ల నర్సయ్య, దువాక రాజేష్ సంధి రెడ్డి, తిరుపతిరెడ్డి, ఎండి రహీం, మామిడి తిరుపతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దుబాయ్ వారధి సంఘం ఆధ్వర్యంలో పలు కుటుంబాలకు ఆర్థిక సాయం

**సూర్య, రాయికల్**

రాయికల్ మండలం లోని రామజీపేట్ గ్రామానికి చెందిన పలువురి కుటుం బాలకు దుబాయ్ వారధి



సంఘం అండగా నిలిచింది. గ్రామానికి చెందిన పలువురు యువకులు ఉపాధి నిమిత్తం దుబాయ్ దేశంకి వెళ్లి కన్న ఉరికి సాయం చేయాలనే తపనతో సంఘం గా ఏర్పడి,పలువురి కుటుంబాలకు,గ్రామానికి తమ వంతు సహకారం అందిస్తున్నారు.కాగా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గ్రామానికి చెందిన మైస ప్రశాంత్,మారంపెల్లి బాజయ్య అనే యువకులు మృతి చెందడంతో వారి కుటుంబానికి దుబాయ్ వారధి సంఘం సభ్యులు అండగా నిలిచారు.వారి కుటుంబ సభ్యులకు తలో 10వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు.కాగా గ్రామంలో సేవ, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహకారం అందిస్తున్న దుబాయ్ వారధి సంఘం సభ్యులను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దసమందం వెంకటేశ్వర్లు,వాసరి రవి,మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్, మాజీ ఉప సర్పంచ్ ఆర్మూరి నరేందర్,దుబాయ్ వారధి సంఘం సభ్యులు తోకల నరేష్,న్యవనంది రాజ్ కుమార్,న్యావనంది రవి, న్యావణంది రమేష్, తొట్లె విష్ణు, జుంబర్థి వసంత్, నాయకులు సుద్దాల నర్సయ్య, డీలర్ రాజ లింగం తదితరులు పాల్గొన్నారు.

# భూభారతిలో అప్పీలు వ్యవస్థ ఏర్పాటు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



భూ వివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా14 ఏప్రిల్ 2025న ప్రారంభించిన భూ భారతి చట్టంలో అప్పీలు వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలంగాణ రెవెన్యూ ఉద్యో గుల సర్వీసుల అసోసియేషన్ జగిత్యాల మాజీ అధ్యక్షుడు, న్యాయవాది హరి ఆశోక్ కుమార్ ప్రజల సమాచారం కోసం తెలిపారు. తహశీల్దార్లు జారీ చేసే పాస్ పుస్తకాల్లో లేదా భూదార్ పై ప్రజాలకెవరికయిన అభ్యంతరాలుంటే రెవెన్యూ డివిజనల్ అధికారికి అప్పీలు చేసుకునేందుకు భూభారతి చట్టంలో సెక్షన్ 15, నిబంధన 14 ద్వారా ప్రభుత్వం అవకాశం కల్పించింది.ఆర్డీవో ఇచ్చిన తీర్పుపై అభ్యం తరాలుంటే జిల్లా కలెక్టర్ కు రెండో దశలో అప్పీలు చేసుకోవచ్చు.ఆర్డీవో చేసిన మ్యుటేషన్ల పై లేదా ఆర్డీవో చేసిన సాదాబైనామాల క్రమబద్ధీకరణపై ఎవరికయినా అభ్యంతరాలుంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకునేందుకు వీలుంది. కలెక్టర్ ఇచ్చిన తీర్పుపై అభ్యంతరాలుంటే భూమి ట్రిబ్యునల్‌లో అప్పీలు చేసుకోవచ్చు. ఇలా అప్పీలు చేసుకునేందుకు వ్యవస్థ ధరణి చట్టంలో అవకాశం లేక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు.భాదితులు కోర్టు లను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఉండేది. ఈ ప్రధాన లోపాన్ని సవరిస్తూ భూ భారతి చట్టంలో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అప్పీలు వ్యవస్థకు అవకాశం కల్పించినట్లు హరి ఆశోక్ కుమార్ వివరించారు.

# జిల్లా ఎస్పీని సన్మానించిన విహెచ్పి బజరంగ్ దళ్ నాయకులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



హనుమాన్ జయంతిని పురస్కరించుకొని విశ్వ హిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీర హనుమాన్ విజయయాత్ర ర్యాలీ శాంతియుతంగా నిర్వహించడంలో సహకరించిన జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జగిత్యాల డిఎస్పి రఘు చందర్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ వారిని సన్మానించారు. విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ నాయకులు విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్, నగర అధ్యక్షులు జిట్టవేణి అరుణ్ కుమార్, జగిత్యాల జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్ కుమార్, జిల్లా కోశాధికారి మామిడాల రాములు, బజరంగదళ్ ప్రముక్ పాదం మహేందర్, బిజెపి సీనియర్ నాయకులు సిపెల్లి రవీందర్, ఎర్ర శీను తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక వారోత్సవాల్లో సిబ్బంది విన్యాసాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జాతీయ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలో స్థానిక కొత్త బస్టాండ్, పాత బస్టాండ్‌లో అగ్నిమాపక సిబ్బంది ప్రమాదాల నివారణపై పలు విన్యాసాలు నిర్వహించారు. అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ కర ప్రతాలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని అగ్నిమాపక అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల అగ్నిమాపక అధికారి ఏ కృష్ణకాంత్,ఎల్ ఎఫ్ కే రవీందర్,ఆపరేటర్స్ ఏ మల్లేశం,బి వెంకటేశ్వర్లు, ఏ శంకరయ్య, ఫైర్ మాన్లు పి సంతోష్, ఏం కార్తీ, జి శ్రీనివాస్ ఎండి హకీమ్‌లు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజయ్

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని కల్లూరు గ్రామంలో రాజారపు మధు కూతురి కళ్యాణనికి, కళ్యాణ లక్ష్మి ద్వారా మంజూరైన ఒక లక్ష ఒక వెయ్యి పదహారు రూపాయల చెక్కును కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ చేతుల మీదుగా అందజేశారు, ఈకార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో వరి కొనుగోలు కేంద్రాన్ని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించారు. రైతులు కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకోవాలని వద్ద మోసపోవద్దని అధికారులు కూడా రైతులకు సహకరించి కొనుగోలు ఎప్పటికప్పుడు కరెక్టుగా తిను పూర్తిచేసి రైతులకు ఇబ్బంది గురి కాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గోవి, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి, నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జగిత్యాలకు ఎమ్మెల్సీ కవిత రాక

**సూర్య జగిత్యాల**



నిజామాబాదు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేడు జగిత్యాలకు రానున్నట్లు జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగే సమావేశంలో కవిత పాల్గొని ఈనెల 27న వరంగల్లో జరుగు బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయవంతం అయ్యేలా సన్నాహక సమావేశంలో కార్యకర్తలకు దిశ నిర్దేశం చేయనున్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దావ వసంత-సురేష్ కోరారు.

# భూ భారతి చట్టంపై విస్తృత ప్రచారం కల్పించాలి

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- ఈనెల 17 నుంచి 30 వరకు భూ భారతి అవగాహన కార్యక్రమాల నిర్వహణ**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



తెలంగాణ ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రభుత్వం నూతనంగా తీసుకుని వచ్చిన భూ భారతి ఆర్వోఆర్ చట్టంపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. భూ భారతి చట్టం అమలుపై అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి మంగళవారం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. సిఎం ప్రజావాణి దరఖాస్తులను ఇంకా నుంచి ప్రతి వారం స్క్రూటినీ చేయడం జరుగుతుందని, వాటి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భూ భారతి చట్టంపై తహసిల్దారులు రెవెన్యూ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. భూ భారతి చట్టం యొక్క గెజిట్, రూల్స్ ను రెవెన్యూ శాఖలో ప్రతి అధికారి తెలుసుకోవాలని అన్నారు.భూ భారతి చట్టంలో రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని అన్నారు.భూ పరిధి చట్టం ప్రకారం ఇకపై రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ చేసే సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి అవుతుందని అన్నారు. ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు నూతన భూ భారతి ఆర్వోఆర్ చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, దీనికి సంబంధించిన షెడ్యూలు, వెన్యూలను తయారు చేసుకోవాలని అన్నారు.ప్రతి రోజు కనీసం 2 అవగాహన కార్యక్రమాలు జరగాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు, ఇతర ప్రజలు ఈ సమావేశాలకు హాజరయ్యేలా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. భూ భారతి చట్టం ముందస్తుగా రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ప్రారంభించి, అక్కడ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి వాటిని పరిష్కరించి జూన్ నెలలో పట్టాలు పంపిణీ చేసి రాష్ట్రవ్యాప్తంగా అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. జిల్లాలో భూ భారతి చట్టం అమలుకు అధికారులు సన్నద్ధం కావాలని, ప్రజల భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట కార్యాచరణ రూపొందించాలని అన్నారు. ప్రస్తుతం మన వద్ద పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు.ప్రభుత్వ భూముల ఫెన్సింగ్, మార్కింగ్ ప్రక్రియను తహసిల్దార్లు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, తహసిల్దార్లు, సంబంధిత ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌లు వెంటనే రద్దు చేయాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



కార్మిక వ్యతిరేకంగా ఉన్నా 4 లేబర్ కోడ్‌లు వెంటనే రద్దు చేయాలని కేంద్రప్రభుత్వాన్ని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు పెద్దపల్లి జిల్లాలోని అన్ని కార్మిక సంఘాల జిల్లా సదస్సు మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కడారి సునీల్, ఐ ఎన్ టి యు సీ బూమల్ల చందర్, ఐ ఎఫ్ టీ యు నాయకులు కె. విశ్వనాథ్, సిహెచ్ శంకర్, టి యు సీ ఐ నాయకులు వైకుంఠం పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను, కార్పొరేట్ అనుకూల, మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తున్నట్లు ఆరోపించారు. కార్మికవర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాలలో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను ముందుకు తెచ్చిందని మండిపడ్డారు. వీటికి వ్యతిరేకంగా గత ఐదేళ్ళుగా కార్మికవర్గం చేస్తున్న ఆందోళన, పోరాటాలతో లేబర్ కోడ్ల అమలు 5 ఏళ్లు ఆలస్యమైనా, ఇప్పుడు వాటిని అమలు చేసి కార్మిక హక్కులను పూర్తిగా హరించే ప్రయత్నం చేస్తోందని కేంద్రంపై దుమ్మెత్తిపోశారు. 2025-26 బడ్జెట్లో తమ కార్పొరేట్ అనుకూల విధానాలకు అనుగుణంగా కేటాయింపులు చేసిందని, సామాజిక సంక్షేమానికి మాత్రం కోతలు పెట్టిందని విమర్శించారు. సామాన్యులపై భారాలు మోపి, కార్పొరేట్ గుత్త సంస్థలకు, పెట్టుబడిదారులకు వేల కోట్ల రాయితీలు ప్రకటించిందని దుయ్యబట్టారు. ఉపాధి, నిరుద్యోగం, అధిక ధరలు, ఆకలి, అసమానతలు, ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోకపోగా, ఈ సమస్యలు మరింత తీవ్రరూపం దాల్చే ఆర్థిక విధానాలను కేంద్ర ప్రభుత్వం విచక్షణా రహితంగా అమలు చేస్తున్నదని ఆగ్రహించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి నెట్టి భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకొనేందుకు కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లు మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించాయని తెలిపారు. ఈ సార్వత్రిక సమ్మెకు సంయుక్త కిసాన్ మోర్చా సంపూర్ణ మద్దతును ప్రకటించిందన్నారు. సమ్మె రోజున గ్రామీణ బందుకు పిలుపునిచ్చిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర కార్మికవర్గం మే 20న జరిగే సమ్మెకు సమాయత్తం కావాలని, సంఘటిత, అసంఘటితరంగ కార్మికులు, ప్రభుత్వరంగ సంస్థల కార్మికులు, ఉద్యోగులందరూ ఈ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సేపెల్లి రవీందర్, ఏ ఐ టి యు సీ నాయకులు పూసాల రమేష్, ఐ ఎన్ టి యు సీ నాయకులు జె. సమ్మిరెడ్డి, ఐఎఫ్టియు భీమయ్య, అశోక్, నరేష్, టియుసిఐ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ చిత్రకళా దినోత్సవ వేడుకలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



చిత్ర కళాకారులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఆర్థికంగా ఆదుకోవాలని పెద్దపల్లి జిల్లా ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా మాజీ అధ్యక్షుడు చిప్పకుర్తి సత్యనారాయణ కోరారు. ప్రపంచ చిత్ర కళా దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలో మంగళవారం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. చిత్రకళాకారుల సమస్యలను కార్మిక సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి తమ సమస్యలను పరిష్కరించాలని సత్యనారాయణ కోరారు. కార్యక్రమంలో సీనియర్ కళాకారులు మల్లెబోయిన మోహన్, ఆరెపల్లి దేవరాజ్, కొత్తూరి మోహన్, మాతంగి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మంథని మున్సిపల్‌లో కుళాయిలకు మోటార్లు పెట్టే వారిపై చర్యలు తీసుకుంటాం

**- మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్**

**సూర్య మంథని**



మంథని మున్సిపల్ పరిధిలో కుళాయిలకు మోటర్లు పెట్టే వారిపై చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ఎన్.మనోహర్ పేర్కొన్నారు. మంథని పట్టణంలో మంచి నీటి కూళయిలకు మోటార్లు పెట్టడం వల్ల నీటి సమస్య తలెత్తడం జరుగుతుందని, ఈ సమస్యలను తొలగించుటలో భాగంగా మంథని మున్సిపాలిటీ వార్డ్ ఆఫీసర్స్ మరియు సిబ్బంది ప్రతి రోజు కూళయిలకు మోటార్లు పెట్టె వారిని గుర్తించి మోటార్లు సీజ్ చేసి జరిమాన విధిస్తామని పేర్కొన్నారు. కావున మంథని పట్టణ ప్రజలు వెంటనే కూళయిలకు బిగించిన మోటర్లు వెంటనే తొలగించి సహకరించాలని, లేని యెడల తగు చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## గడువు పొడిగింపు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ ఆన్ లైన్ దరఖాస్తు నమోదుకు ఏప్రిల్ 25 వరకు గడువు పొడిగించడం జరిగిందని జిల్లా ఉపాధి అధికారి తిరుపతి రావు మంగళవారం తెలిపారు.భారత ఆర్మీ రిక్రూట్మెంట్ 2025-26 సంవత్సరానికి అగ్నిపథ్ పథకం కింద అగ్ని వీర్ ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ గడువును అధికారికంగా ఏప్రిల్ 25 వరకు పొడిగించడం జరిగిందని, ఆశావాహ అభ్యర్థులు దేశ సేవ చేయడానికి అవకాశం కల్పించాలని ఉద్దేశంతో ఈ గడువు పొడగించారని తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు ఏప్రిల్ 25లోగా www.joinindianarmy.nic.in వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

## ఘనంగా శ్రీ భూనీల సమేత మానేటి రంగనాయక స్వామి ఉత్సవం

**సూర్య- సుల్తానాబాద్**



మండలంలోని నీరుకుళ్ల మానేరు తీరంలో గల శ్రీ మానేటి రంగనాయక స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా తొమ్మిదవ రోజు శ్రీ భూనీల సమేత మానేటి రంగనాయక స్వామి శకట ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థాపిత దేవారాధన, నిత్య వాహనం, బలిహరణం ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలతో ఆలయం చుట్టూ తిరిగారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు గోవర్ధనగిరి మనోహరాచార్యులు, గోవర్ధనగిరి రాజు కూమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాగ్నికులు జగన్నాథ ఆచార్యులు దోపు కథను భక్తులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శంకర్, ఆలయ క్లర్క్ ప్రవీణ్ నీరుకుల్లా వేగురుపల్లి మాజీ సర్పంచ్లు విజేందర్, పెరుమారెడ్డి, దామోదర్ రావు, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## 29 లోపు టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ ట్రైనింగ్ కోర్సు కోసం దరఖాస్తు చేసుకోవాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఏప్రిల్ 29 లోపు టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ ట్రైనింగ్ కోర్సు కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.మే 1వ తేదీ నుంచి టెక్నికల్ టీచర్ సర్టిఫికెట్ 42 రోజుల సమ్మర్ ట్రైనింగ్ కోర్స్ శిక్షణ పొందేందుకు ఏప్రిల్ 17 నాటికి 18 నుంచి 45 సంవత్సరాల వయసు గల అభ్యర్థులు, సెకండరీ స్కూల్ సర్టిఫికెట్, లోయర్ గ్రేట్ టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని తెలిపారు.ఆసక్తి అర్హులైన అభ్యర్థులు www.bse.telangana.gov.in వెబ్ సైట్ నుంచి దరఖాస్తులను, అడ్మిషన్ కార్డును డౌన్ లోడ్ చేసుకోవాలని, ఏప్రిల్ 29 లోగా ఆయా దరఖాస్తులను ఉమ్మడి జిల్లా విద్యా శాఖ అధికారి కార్యాలయం కరీంనగర్ నందు అందజేయాలని పేర్కొన్నారు.

## లద్నాపూర్ పోచమ్మ ఆలయ శుద్ధి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి భూనిర్వాసిత గ్రామమైన లద్నాపూర్ పోచమ్మ దేవాలయంలో మంగళవారం ఆలయ శుద్ధి చేశారు. ఆలయ శుద్ధి, అభిషేకాలతో పోచమ్మ బోనాల ఉత్సవాలకు అంకురార్పణ చేసారు. మూడు రోజులు జరిగే ఈ ఉత్సవాలకు అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## 17న రొంపి కుంటలో వారసంత వేలం

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామంలో ఈ నెల 17వ తేదీన వారసంత వేలం వేస్తున్నట్లు పంచాయితీ సెక్రటరీ ఎం.తిరుపతి తెలిపారు. ఉదయం 12 గంటలకు గ్రామ పంచాయతీ ఆవరణలో వేలంపాట జరుగుతుంది. 01.04.2025 నుండి 31.03.2016 వరకు వారసంత గడువు అని ఆయన తెలిపారు. గ్రామ నివాసులై ఉండి, ఇల్లు కలిగిన వారు మాత్రమే రూ.10వేల డిపాజిట్ తో వేలంలో పాల్గొనాలని ఆయన కోరారు.

# ఎస్సీ వర్గీకరణ అమలు చారిత్రాత్మక ఘట్టం

## - కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్**

భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ జయంతి సాక్షిగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలుకు శ్రీకారం చుట్టడం చారిత్రాత్మక ఘట్టమనీ కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.మంగళవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ ఉపకులాల 30 ఏళ్ల కల సాకారమైందని, ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న రాష్ట్రం గా దేశంలోనే తెలంగాణ రికార్డు సాధించిందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అమలుకు ప్రత్యేక కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎస్సీ వర్గీకరణ సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, వైస్ చైర్మన్ దామోదర రాజనర్సింహ, మెంబర్ పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విజన్‌ను నిజం చేస్తూ ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం జరగాలని, ప్రజల మధ్య సామాజిక, ఆర్థిక వ్యత్యాసాలు తొలగిపోవాలనే ఉద్దేశంతో అంబేద్కర్ లక్ష్యాన్ని కనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరణ ప్రక్రియను



విజయవంతంగా చేపట్టిందని చెప్పారు. వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన 9 నెలల కాలం లోనే ఆ ప్రక్రియను చేపట్టి అసెంబ్లీలో తీర్మానం చేసి దానికి చట్టబద్ధత కూడా కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని పేర్కొన్నారు. అనంతరం వర్గీకరణ అమలుకు నాలుగు ఉత్తర్వులను సోమవారం విడుదల చేయడం చరిత్రలో నిలిచిపోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే మడమ తిప్పదని మరోసారి రుజువు చేసిందని తెలిపారు. ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికత, పట్టుదలే కారణమని రాజేందర్ రావు తెలిపారు.

# హత్యా నిందితుల అరెస్టు...

## - ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి - నిందితులను రిమాండ్ తరలించిన పోలీసులు

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలో ఈ నెల 13 ఆదివారం సాయంత్రం శ్రీ మహా లింగేశ్వర ఫంక్షన్ హాల్ లో జరిగిన చెట్టిపెల్లి పరుశురాములు హత్యా కేసులో నిందుతులైన బైరెడ్డి వినయ్, ఈర్ల సాయి, వస్తాద్ అఖిల్, నేదురి రాజేష్ లను అరెస్టు చేసి, రిమాండ్ తరలిస్తున్నట్లు ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి తెలిపారు. మంగళవారం కేసు వివరాలను ఏఎస్పీ మీడియా ముందు వెల్లడించారు.పై నిందితులు గతంలో కలిసి తిరిగే వారని, వీరందరిపై గంజాయి కేసులు, హత్య కేసులు, వివిధ కేసులు వివిధ పోలీస్ స్టేషన్ల లో నమోదు కాగా, చాలా సార్లు జైలుకు కూడా వెళ్లి వచ్చారని తెలిపారు. గత కొంతకాలంగా మృతుడైన పరుశురాములు మిగతా ఐదుగురితో ఉండకుండా తన పని తాను చేసుకుంటూ ఇంటి వద్ద ఉంటూ ఉండగా, కొద్ది రోజుల క్రితం ఐదుగురు నిందితులపైన వివిధ పోలీస్ స్టేషన్ల లో గంజాయి కేసులు నమోదు కాగా, ఆట్టి



గంజాయి కేసులు కావడానికి మృతుడైన పరుశు రాములే కారణమని, పోలీసులకు సమాచారం ఇస్తున్నాడన్న అనుమానంతో ఎలాగైనా పరశు రాములను చంపితేనే మాపై గంజాయి కేసులు కావని, సులువుగా గంజాయి వ్యాపారం చేయవచ్చునని, పోలీసులకు దొరకమని, తద్వారా వచ్చిన డబ్బులతో జల్సాలు చేయవచ్చునని అయిదుగురు నిందితులు భావించి ముందుగా వేసుకున్న పథకం ప్రకారం మృతుడు పరుశ రాములు వేములవాడ రెండో బైపాస్ రోడ్డున గల మహా లింగేశ్వర ఫంక్షన్ హాల్ పక్కనగల స్టోర్ రూమ్ బిల్డింగ్ పైన ఒంటరిగా ఉండడం చూసి, ఎలాగైనా చంపాలనే ఉద్దేశంతో తమ వెంట తెచ్చుకున్న గొడ్డల్లు, కత్తితో పర్శరాములును విచక్షణారహితంగా దాడి చేసి చంపారని పేర్కొన్నారు. మరో నిందితుడు రాజేష్ బయట ఎవరు రాకుండా గేటు వేశాడని, మరో నిందితుడు అయిన అడ్డగట్ల మనోజ్ కుమార్ వీరందరూ జైలుకు వెళ్తే, బెయిల్ తీసుకురావడానికి తాను బయట ఉంటానని చెప్పి, వీరందరినీ హత్య చేయడానికి పంపించాడని మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, అయ్యోరు పల్లిగ్రామ శివారులో నిందితులను పట్టుకొని పంచనామా నిర్వహించి, పర్శరాములును చంపడానికి వాడిన రెండు గొడ్డళ్లను, ఒక కత్తిని, 2 బైక్‌లను, 2 సెల్ ఫోన్‌లను స్వాదినపర్చుకున్నామని తెలిపారు. పరారీలో ఉన్న మిగతా నిందితుడు మనోజ్ కుమార్ కోసం గాలిస్తున్నామని అన్నారు.

### బాలవికాస స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయం

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలం లోని మడిపల్లి గ్రామంలో బాల వికాస ఆధ్వర్యంలో మంగళవారం అంబాల సుమలత శ్రీనివాస్ దంపతుల సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ప్రారంభించారు. ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ బాలవికాస స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా అనేక సేవా కార్య క్రమంలో భాగంగా మడిపల్లి గ్రామ ప్రజలతో పాటు ఆ ఊరు మీదుగా వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రజల దాహార్తి తీర్చేందుకు బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ మహిళలు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఇలాంటి సేవ భావాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు. ఈ వేసవి సీజన్ లో గ్రామ గ్రామాన చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం తో పాటు చలివేంద్రం ఏర్పాటు చేసిన దాత అంబాల సుమలతలను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షుడు నేరెళ్ల రాజమల్లు గౌడ్, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం, కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పల సాంబశివరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మంగ అశోక్, తాళ్లపల్లి అంజి, బాల వికాస స్వచ్ఛంద సేవ సంస్థ కో ఆర్డినేటర్లు అగ్గి స్వాతి, మహమ్మద్ ఆసియా, బాలవికాస మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ప్రజలను జాగృతం చేయడానికే రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

**- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**సూర్య కరీంనగర్**

రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న కొన్ని శక్తుల కుట్రలను అదేవిధంగా రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ ను ఉద్దేశించి పార్లమెంట్‌లో అమిత్ షా మాట్లాడిన మాటలను ఖండిస్తూ మహాత్మా గాంధీ యొక్క గొప్పతనాన్ని ప్రజలకు వివరిస్తూ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేస్తున్నామని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. వావిలాలపల్లి లోని గుండు హనుమాన్ దేవాలయం నుండి ప్రారంభమైన పాదయాత్ర డివిజన్ల మీదుగా రాజీవ్ చౌక్ వరకు కొనసాగింది.ఈ పాదయాత్ర లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మొదట పార్టీ పంపించిన ప్రతిజ్ఞ చేసి అనంతరం పాదయాత్ర ప్రారంభించారు.ఈ పాదయాత్రలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో పాటు కరీంనగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్, నియోజకవర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్,తాజా మాజీ కార్పొరేటర్లు నడిపెల్లి అశోక్ రావు,భూమాగౌడ్, సరిలా ప్రసాద్,మెండి చంద్రశేఖర్,పిట్టల శ్రీనివాస్, ఆకుల నర్సయ్య,చంద్రిక మీరాజ్,గంట శ్రీనివాస్, యండి అశ్రఫ్,పటేల్ దేవేందర్,బకరాపు శ్రీను,కుమ్మరి ఆంజనేయులు,సాయిరాం,యండి అలీమ్,మసుమ్ ఖాన్,మాచర్ల ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ్

**సూర్య,రాయికల్**

మండలంలోని దావన్‌పల్లి గ్రామం లోని అంగన్వాడి కేంద్రంలో సిడి పిఓ మమత ఆధ్వర్యంలో పోషన్ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ తల్లి,పాప బరువు తక్కువ ఉండడానికి కారణాలను వివరిస్తూ బాలింతలు, గర్భిణీలు పోషకాహారాన్ని తీసుకోవాలని తద్వారా పిల్లలకు మంచి పోషకాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైసర్ సువర్ణ,పంచాయతీ సెక్రెటరీ గీతారాణి, అంగన్వాడీ టీచర్ రోజా, గర్భిణీ, బాలింతలు, తల్లులు ఇతరులు పాల్గొన్నారు.

### బేతిగల్‌లో ఘనంగా హెూమం, అభిషేకం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో శ్రీ భూలక్ష్మి- మహాలక్ష్మి, (నాభిశిల)బొడ్రాయి, పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు విజయవంతంగా 41 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం పోచమ్మ తల్లి దేవాలయ ఆవరణలో శ్రీ భూలక్ష్మీ - మహాలక్ష్మీ, బొడ్రాయి సహిత పోచమ్మ తల్లి మండల పూజ అభిషేకం, హెూమం తదితర కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. అర్చకులు నర్సింహాచార్యుల ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛరణల నడుమ పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామ దేవతల కృపకు పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన చిందం ఆంజనేయులు (అంజి) అనే యువకుడు గత కొంత కాలంగా స్కూల్ బస్ క్లీనర్ గా పనిచేస్తున్నారు. గత కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిబ్బంది, అధ్యాపక బృందం, తోటి సోదరులు ఆత్మ మిత్రులు అందరూ కలిసి 30 వేల రూపాయలను అందజేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. అలాగే ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తుమ్మ చరణ్ తేజ, డ్రైవర్లు మురళి, శ్రీనివాస్, రమేష్, నాగరాజు, ఐలయ్య, రాము, అరవింద్, ప్రసాద్, శేఖర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

### 48వ డివిజన్లో ఆరోగ్య మహిళా కార్యక్రమం

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ నగర పాలక సంస్థ 48వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ డి అనూప్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని జయంతి అపార్ట్మెంట్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్లోని మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి హెల్త్ చెక్ అప్ చేయించుకున్నారు. మహిళలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి ప్రసాద్, ఏఎన్ ఎం పులమ్మ, నర్సులు, సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

### గోల్డెన్ శాతవాహన ఆధ్వర్యంలో విద్యార్థినికి సన్మానం

**సూర్య కరీంనగర్ టౌన్**




లయన్స్ క్లబ్ గోల్డెన్ శాతవాహన డైరెక్టర్ లయన్ గోనె చంద్రారెడ్డి మనమరాలు తొగరి శ్రీలత రవీంద్ర కుమార్‌ల కూతురు చిరంజీవి ఉషశ్రీ ఎంబీబీఎస్ పూర్తి చేసుకొని డాక్టర్ పట్టా పొందిన సందర్భంగా గోల్డెన్ శాతవాహన ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. పేద ప్రజలకు వైద్యం అందించడం ద్వారా వృత్తికి న్యాయం చేసినవాళ్ళం అవుతామని వక్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు లయన్ మానువాడ శంకర్, కార్యదర్శి లయన్ ననువాల గిరిధర్ రావు, కోశాధికారి లయన్ డాక్టర్ కుంబోజు రమేష్, పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ అక్కినపల్లి అజయ్ కుమార్, సెకండ్ వైస్ ప్రెసిడెంట్ లయన్ చిలుపూరి రాములు,థర్డ్ వైస్ ప్రెసిడెంట్ లయన్ మమత వేణు, లయన్ ఏదుల్ల రాజశేఖర్, లయన్ గంగాధర్,లయన్ చంద్రారెడ్డి, లయన్ దేవేందర్, లయన్ సంపత్, లయన్ పురుషోత్తం సతీష్, డాక్టర్ ఉషశ్రీ, డాక్టర్ అంజలి, లయన్ హరిప్రియ, లయన్ వనజ, లయన్ లక్ష్మి లయన్ జ్యోతి, మేనమామ శ్రీధర్‌లు పాల్గొన్నారు.

### అహల్య నగర్‌లో ఎలక్ట్రిక్ బైక్ దగ్ధం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని అహల్య నగర్‌లోని బోర్నపల్లి రోడ్డుపై మంగళవారం ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనం దగ్ధమైంది. వివరాల్లోకి వెళ్తే ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో ఎలక్ట్రిక్ వాహనం నుండి మంటలు వస్తుండడం గమనించి వాహనాన్ని వదిలేసి వెళ్ళిపోయారు. ద్విచక్ర వాహనం దగ్ధం అవుతున్న సమాచారం తెలుసుకున్న హుజురాబాద్ ఫైర్ స్టేషన్ సిబ్బంది వచ్చి మంటలను కాగా వాహనం ఎవరిది అన్న విషయం తెలియాల్సి ఉంది.

# ఎల్కతుర్తి సభతో కాంగ్రెస్‌లో వణుకు పుట్టాలి

## - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**

ఎల్కతుర్తిలో ఈనెల 27న జరిగే బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభ విజయవంతంతో కాంగ్రెస్ పార్టీలో వణుకు పుట్టాలని హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు.మంగళవారం హుజురాబాద్‌లో ఆయన పార్టీ కార్యకర్తలు, నాయకులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఈనెల 27న తలపెట్టిన బహిరంగ సభకు లక్షల సంఖ్యలో ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ సంఖ్యలో ఈ సభకు ప్రజలు తరలివస్తున్నారని, అన్ని నియోజకవర్గాల కంటే హుజురాబాద్ నియోజకవర్గం నుంచి అత్యధికంగా ప్రజలు హాజరై ప్రభుత్వం పై ప్రజలకు ఉన్న వ్యతిరేకతను చూపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరు చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేసి గద్దెనెక్కరన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 100 రోజు ల్లోనే ఆరు గ్యారం టీలు అమలు చేస్తామని చెప్పి, 16 నెలలు గడిచిన ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో ఒక్క హామీ కూడా నెరవేర్చలేక పోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే వరకు వదిలిపెట్టేదే లేదని అన్నారు. హామీలపై ప్రభుత్వాన్ని నిలదీస్తే తనపై కేసులు నమోదు చేస్తున్నారని, ఎన్ని కేసులు పెట్టిన ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే వరకు పోరాటానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. ముఖ్యంగా రైతులకు రైతుబంధు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ బంధు పెట్టిందన్నారు. కేసిఆర్ కంటికి రెప్పలా కాపాడుకున్న రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు, రుణమాఫీ, రైతు భీమా, 24 గంటల కరెంటు విషయంలో పూర్తిగా అన్యాయం చేస్తుందన్నారు. బహిరంగ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేసి ప్రభుత్వానికి దిమ్మతిరిగేలా చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న విధానాల పట్ల రాష్ట్ర ప్రజలు విరక్తి చెంది ఉన్నారని, రాబోయే సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు గట్టిగా గుణపాఠం చెబుతారని అన్నారు. ఇకపై రాబోయే ప్రతి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అద్భుతంగా విజయాలు సాధిస్తుందని, రాబోయే రోజుల్లో మళ్లీ బిఆర్ఎస్ పార్టీదే అధికారం అని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ గందె రాధిక, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్ రెడ్డి, తాళ్లపల్లి శ్రీనివాస్, అపరాధ ముత్యం రాజు, కిషన్, కల్లెపల్లి రమాదేవి, కేసిరెడ్డి లావణ్య, నాయకులు గందె శ్రీనివాస్, మొలుగు పూర్ణ చందర్, ఆర్కే రమేష్, కోయడ కమలాకర్, వివిధ వార్డుల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సమీక్షా సమావేశము

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ జోన్ పరిధిలోని అన్ని రీజియన్లకు సంబంధించిన రీజనల్ మేనేజర్లు, డిప్యూటీ రీజనల్ మేనేజర్లు, అకౌంట్స్ ఆఫీసర్లు, పర్సనల్ ఆఫీసర్లు, డిప్యూటీ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, వర్క్స్ మేనేజర్, డిప్యూటీ చీఫ్ పర్సనల్ మేనేజర్లతో కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పగిడిమర్రి సోలమన్ కరీంనగర్ బస్ స్టేషన్ ఆవరణలోని సమావేశ మందిరములో సమీక్షా సమావేశము నిర్వహించారు.ఈ సమావేశములో వివిధ రీజియన్ల పనితీరు, ఎలక్ట్రికల్ బస్సులు పనితీరు, వేసవి కాలం దృష్ట్యా, ఈ నెలలో అధిక పెళ్లి ముహూర్తాలు వున్నందున ప్రయాణీకులకు సరిపడ బస్సులను అందుబాటులో వుంచాలని,



అన్ని బస్ స్టేషన్లలో త్రాగు నీటి సౌకర్యం కల్పించాలని సూచించారు.ఈ సమీక్షా సమావేశములో రీజనల్ మేనేజర్లు బి.రాజు, కరీంనగర్, విజయభాను, వరంగల్, సరిరాం, ఖమ్మం, జ్యోత్స్న, నిజామాబాద్, సుగుణాకర్, వర్క్స్ మేనేజర్, స్వప్న కుమారి, డిప్యూటీ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, పోచయ్య లింగం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్, విలాస్ రెడ్డి, డిప్యూటీ చీఫ్ పర్సనల్ మేనేజర్, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్) భానుకిరణ్, వరంగల్, ఎస్.భూపతి రెడ్డి, కరీంనగర్, మధుసూధన్, శ్రీహర్ష, ఆదిలాబాద్, వి.మల్లయ్య, ఖమ్మం, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (మెకానికల్) బి.వెంకటేశ్వర్ రావు, కరీంనగర్, మహేశ్, వరంగల్, ప్రణీత్, ఆదిలాబాద్, పర్సనల్ ఆఫీసర్స్ సత్యనారాయణ, ఖమ్మం, పద్మ, నిజామాబాద్, సైదులు, వరంగల్, బి.సత్తయ్య, ఇంఛార్జి పర్సనల్ ఆఫీసర్ అకౌంట్స్ ఆఫీసర్లు జి.మనోహర్ రెడ్డి, కరీంనగర్, శంకరయ్య, ఆదిలాబాద్, రవీందర్, వరంగల్, పరమాత్మ, నిజామాబాద్, బాలస్వామి, ఖమ్మం,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యదర్శి కె.యుగంధర్ రెడ్డి పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని సిపిఎం డప్పు చాటింపు

**సూర్య తిమ్మాపూర్/ కరీంనగర్ ప్రతినిధి**

జిల్లాలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, కొనుగోలు చేపట్టని ప్రభుత్వ, అధికార యంత్రాంగం నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ డప్పు చాటింపు ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అధికారులు మేల్కొని కొనుగోలు సెంటర్లు ప్రారంభించి, ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలో ధాన్యం కల్లాల దగ్గర జరిగిన రాష్ట్ర ప్రభుత్వాన్ని అధికార యంత్రాంగాన్ని మేల్కొల్పే డప్పు చాటింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ గత 15 రోజుల నుండి జిల్లాలో వరి కోతలు ప్రారంభమైనాగాని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయని అన్నారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా కనీసం 20 కేంద్రాలు కూడా



ప్రారంభం కాలేదని అన్నారు. ప్రారంభించిన కొద్దిపాటి కొనుగోలు కేంద్రాలు రిబ్బన్ కట్ చేసి,కొబ్బరికాయలు కొట్టి గాలికి వదిలేస్తున్నారని, వరి ధాన్యం కొనుగోలు నేటికీ జిల్లాలో ఒక్క క్వింటాల్ ధాన్యం కూడా ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం దిగుబడి కి ముందే అధికార యంత్రాంగం ఎందుకు ప్రణాళికలు, తగిన ఏర్పాట్లు సిద్ధం చేసుకోలేదని ప్రశ్నించారు. ఒక పక్క వాతావరణంలో మార్పుల కారణంగా అకాల వర్షాల ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో రైతులకు పండించిన పంటను కొనుగోలు చేయాల్సిన ప్రభుత్వమే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, మరో పక్క ప్రైవేట్ దళారులు కనీస మద్దతు ధర కంటే తక్కువతో కొనుగోలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అన్ని గ్రామాలలో యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, ప్రైవేట్ దళారుల బారి నుండి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులందరిని ఐక్యం చేసి ఎక్కడికి అక్కడ దశలవారీగా గ్రామస్థాయిలోనే ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాతంగి శంకర్, మండల నాయకులు మాతంగి వెంకటస్వామి వేనంక కుమార్, నాగరాజు, వేల్పుల కుమార్, ఆడిచర్ల, వెంకటేష్ బోళ్ల మొగిలి, గడ్డి రాజయ్య, మాతంగి వెంకటేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రవీందర్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య, వీణవంక**



ఇటీవల అమెరికాలో జరిగిన విషాద ఘటనలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పరిపాటి రవీందర్ రెడ్డి కుమార్తె హర్షిత అకాల మరణ వార్తనా హృదయాన్ని కలచివేసిందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో పరిపాటి రవీందర్ రెడ్డిని వ్యక్తిగతంగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పరామర్శించి, ఈ కఠిన సమయంలో ధైర్యంగా ఉండాలని రవీందర్ రెడ్డికి భరోసా కల్పించారు.

## టీజేఎస్ జిల్లా కన్వీనర్‌గా మోరె గణేష్

**సూర్య, హుజురాబాద్**



తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ గా మోరె గణేష్ ను పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం నియమించారు. శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన గణేష్ ప్రస్తుతం టీజేఎస్ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్నారు. వెలుగు, నీడ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షునిగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

## భగవతి పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**సూర్య కరీంనగర్**




విద్యాసంవత్సరం ముగింపు సందర్భంగా స్థానిక భగవతి పాఠశాలలో ప్రీప్రైమరీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని పాఠశాలల చైర్మెన్ బి.రమణరావు, డైరెక్టర్ బి.విజయలక్ష్మి పాల్గొని జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా కేజీ2 తరగతి నుండి 1వ తరగతికి వెలుతున్న విద్యార్థులందరికి తమ ప్రీప్రైమరి విద్య పూరైన సందర్భంగా గ్రాడ్యుయేషన్ దుస్తులు ధరించి సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా రమణరావు మాట్లాడుతూ విద్యార్థి దశలలో ప్రీప్రైమరి తరగతి ఎంతో ముఖ్యం అని అన్నారు. ఈ తరగతులలో విద్యార్థులంతా ఆడుతూ పాడుతూ కల్మషం లేకుండా విద్యనభ్యసిస్తారని అన్నారు. ఆ దశను దాటి ప్రైమరి దశను చేరుకొని తమ విద్యాభివృద్ధిని కొనసాగించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరు గ్రాడ్యుయేషన్ దుస్తులలో అలరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్**



ఇరవై రెండవ డివిజన్ సుభాష్ నగర్‌లో సుడా నిధులు 20 లక్షలతో నిర్మించే డ్రైనేజీ పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ విగ్రహం నుండి ఆరేపల్లి వెళ్లే ప్రధాన రహదారి పక్కన ముప్పై సంవత్సరాల క్రితం నిర్మించిన డ్రైనేజీ ధ్వంసమైపోవడం వల్ల మురికి నీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి దుర్వాసన వస్తుందని వర్షాలు పడ్డప్పుడు పైనుండి వచ్చే వరద నీరు ఇండ్లల్లోకి వస్తున్నాయని స్థానిక తాజా మాజీ కార్పోరేటర్ గంట కళ్యాణి శ్రీనివాస్,స్థానిక నాయకులు దండి రవీందర్,ముల్కల కవిత తదితరులు మాదృష్టికి తీసుకొచ్చి ప్రజల ఇబ్బందుల దృష్ట్యా తప్పకుండా డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కోరగా సుడా నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రవణ్ నాయక్,ఈఈ రొడ్డ యాదగిరి,ఎసిపి వేణుగోపాల్,టిపిఎస్ సంధ్య,కాంట్రాక్టర్ పంజాల వెంకన్న,పులి సుమన్,గౌస్ ఖాన్,జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి పై జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. పూర్తి వివరాల్లోకి వెళ్తే జమ్మికుంట పట్టణంలోని దుర్గాకాలనీ చెందిన పూరంశెట్టి తిరుపతి (39) ఇంటి నుండి ద్విచక్ర వాహనంపై జమ్మికుంట రైల్వే స్టేషన్‌కు వెళుతుండగా ఫ్లైఓవర్ బ్రిడ్జిపైన బ్యాలెన్స్ తప్పి డీసీఎం వ్యాను డికోట్టాడు. వ్యాను వెనుక చక్రం కింద పడి అక్కడిక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సంఘటన అనంతరం బ్రిడ్జిపై ట్రాఫిక్ జామ్ కావడంతో సిఐ వరగంటి రవి సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు

## వ్యక్తి ఆత్మహత్య

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ అంబేద్కర్ స్టేడియం లోని డీఈఓ ఆఫీస్ బిల్లింగ్ పైనుంచి దూకి కట్ట రాంపూర్‌కు చెందిన గడప రవీందర్ ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. మృతుడు అదే ఆఫీసులో అటెండర్ గా పనిచేస్తున్నాడు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో బుధవారం విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా చెట్ల కొమ్మలను తొలగించడం జరుగుతుందని విద్యుత్ అధికారులు తెలిపారు. ఈ కారణంగా ఉదయం 7.30 గంటల నుండి 9.30 వరకు గ్రామంలో కరెంటు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, కావున విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించగలరని విద్యుత్ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# ఓపెన్ స్కూల్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

## - దూరవిద్య ద్వారా ఉపాధి అవకాశాలు - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లాలో ఓపెన్ స్కూల్ ద్వారా 10వ తరగతి, ఇంటర్ పరీక్షలు రాస్తున్న వారంతా శ్రద్ధతో చదివి నూరు శాతం ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆకాంక్షించారు.ఓపెన్ స్కూల్ ద్వారా ఇంటర్, పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో సన్నద్ధత సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ఏ చిన్న ఉద్యోగానికైనా, ఉపాధి అవకాశాలకైనా విద్యార్హతలు ముఖ్యమని అన్నారు. అందుకే జిల్లా యంత్రాంగం తరపున గత తొమ్మిది సంవత్సరాలుగా 10వ తరగతిలో ఫెయిల్ అయిన పలువురు విద్యార్థులను గుర్తించి గత ఏడాది పదవ తరగతి పరీక్ష రాయించిన విషయాన్ని గుర్తు చేశారు. వీరిలో 90 శాతం




మంది ఉత్తీర్ణత సాధించి ఉన్నత చదువుల్లో చేరారని అన్నారు.అనారోగ్యం, వివాహం, కుటుంబ పరిస్థితులు వంటి వివిధ కారణాల చేత చాలామంది పాఠశాల విద్యను మధ్యలోనే ఆపేసిన వాళ్ళు ఉన్నారని, వారంతా ఓపెన్ స్కూల్లో చేరాలని సూచించారు. ఓపెన్ స్కూల్ విద్యార్హత రెగ్యులర్ అర్హతకు సమానమేనని అన్నారు. దూర విద్య ద్వారా ఉన్నత విద్య అభ్యసించి అనేకమంది ఉన్నత ఉద్యోగాలు సాధించిన వారు ఉన్నారని తెలిపారు.ఈనెల 20 నుండి నిర్వహించనున్న ఇంటర్, పదో తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షలకు ఫీజు చెల్లించిన విద్యార్థులంతా తప్పక హాజరై పరీక్ష రాయాలని సూచించారు. పాస్ అయిన తర్వాత దూరవిద్యలో డిగ్రీలో చేరాలని సూచించారు. ఓపెన్ స్కూల్ తరగతులు గ్రంథాలయాల్లో నిర్వహించే అంశాన్ని పరిశీలించాలని విద్యాధికారులను ఆదేశించారు.జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు మాట్లాడుతూ పదవ తరగతికి 421 మంది, ఇంటర్ కి 881 మంది ఓపెన్ స్కూల్ విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. చదువు మధ్యలో ఆపిన వాళ్ళు రానున్న విద్యా సంవత్సరంలో ఓపెన్ స్కూల్ లో చేరాలని సూచించారు.ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, జిల్లా సైన్స్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సిహెచ్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

## - కలెక్టర్ బి సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

వేసవి కాలంలో ప్రజలకు త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ - 2025, ఇందిరమ్మ ఇల్లు పథకం అమలుపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ, మండలాల వారిగా గ్రామాల వారిగా చివరి ఇంటి వరకు అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే,



మండలాల వారీగా వేసవి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. జగిత్యాల జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో ఇందిరమ్మ ఇండ్లు సొంత స్థలంలో దరఖాస్తులు చేసుకున్నావారికి మండల స్పెషల్ ఆఫీసర్లుగా కమిటీ ఏర్పాటులు చేసుకోవాలని పథకం క్రింద అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు. ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తిచేయాలని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ సూచించారు. నిధుల విడుదల, పనుల పురోగతి తదితర అంశాలపై కూడా అధికారులతో సమీక్ష జరిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత, ఆర్డిఓ లు మధుసూదన్, జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి మదన్ మోహన్, మిషన్ భగీరథ ఈ ఈ రమేష్, డి ఈ లు ఏఈలు హౌసింగ్ డి ప్రసాద్, హౌసింగ్ . డీలు ఏ ఈ లు మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఎంపికకు కట్టుదిట్టమైన కార్యాచరణ...

## - ఏప్రిల్ 21 లోపు ఇందిరమ్మ కమిటీల నుంచి లబ్ధిదారుల జాబితా సేకరించాలి
## - ఏప్రిల్ 22 నుంచి ఏప్రిల్ 30 వరకు ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన దరఖాస్తుల తుది పరిశీలన
## - ఇందిరమ్మ ఇండ్ల పథకం పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిబంధనల ప్రకారం లబ్ధిదారుల ఎంపికకు కట్టుదిట్టమైన కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఇందిరమ్మ ఇండ్ల పథకం పై అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహి ంచారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంది రమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలు ఎటు వంటి పొరపాట్లు ఉండటానికి వీలు లేదని, మనకు వచ్చిన దరఖాస్తులలో అత్యంత నిరుపేద´లకు మాత్రమే మొదటి విడతలో ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు.సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో ఇంది రమ్మ ఇండ్ల పథకం అమలు పై ప్రత్యేక ప్రాధా న్యత కేటాయించారని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రభుత్వం మంజూరు చేసిన 3,500 ఇండ్లలో పైలెట్ ప్రాజెక్టు కింద మండలాలు ఎంపిక చేసిన గ్రామాలలో కొన్ని ఇండ్లు మంజూరు చేశామని, మిగిలిన ఇండ్లను గ్రామాల ు, మున్సిపల్ వార్డుల వారీగా మంజూరు చేసేందుకు అలాట్మెంట్ తయారు చేయాలని




అన్నారు.ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు అర్హత ఉండి ఇంటి స్థలం ఉన్న దరఖాస్తుల సంఖ్య ప్రాతిపదికగా సదరు గ్రామాలకు, వార్డులకు ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. అనంతరం గ్రామాలు, వార్డులలో ఇందిరమ్మ కమిటీలతో సమావేశం నిర్వహించి, అర్హుల జాబితాలో నుంచి మొదటి విడత మంజూరు చేసేందుకు గ్రామానికి అలాట్మెంట్ చేసిన ఇండ్ల సంఖ్యకు 25 శాతం బఫర్ తో లబ్ధిదారుల ఎంపిక చేయాలని కలెక్టర్ సూచించారు.ఏప్రిల్ 21 లోపు ఇందిరమ్మ కమిటీల నుంచి 25 శాతం బఫర్ తో ప్రతి గ్రామానికి/ వార్డుకు అలాట్ చేసిన ఇందిరమ్మ ఇండ్ల కు లబ్ధిదారుల జాబితా వివరాలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఎక్కడైనా ఇందిరమ్మ కమిటీల నుంచి సమాచారం రాకపోతే సంబంధిత ఎమ్మెల్యేతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ ఎంపీడీఓలకు సూచించారు.ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్ల లబ్ధిదారులకు ప్రత్యేక అధికారి, ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి బృందంగా ఏర్పడి ఏప్రిల్ 22 నుంచి ఏప్రిల్ 30 వరకు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలని, ఎవరైనా అనర్హులు ఉంటే జాబితా నుంచి తొలగించాలని అన్నారు. మే 1,2025 న ప్రతి గ్రామంలో అర్హుల జాబితా అతికి స్తామని, జిల్లా ఇంఛార్జి మంత్రి వర్యుల తుది ఆమోదంతో మే ఐదు లోపు ఇందిరమ్మ ఇండ్లు మంజూరి పత్రాలు పంపిణీ మండల కేంద్రాలకు అందిం చడం జరుగుతుందని అన్నారు. మండలాల వారిగా స్థానిక ప్రజాప్రతినిధుల సమయం తీసుకుని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూ రు పత్రాలు పంపిణీకి ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ కమిటీ లో నుంచి జాబితా తెచ్చుకునే అంశంలో అధికారులు, ఆర్డిఓ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జడ్పీ సీఈఓ నరేందర్, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# కామారెడ్డి సమిపాన ఘోర రోడ్డు ప్రమాదం...!

## - ద్విచక్ర వాహనం లారీ డీ....ఒకరు మృతి, మరొకరి తీవ్ర గాయాలు..
## - నాగంపేట వాసులుగా గుర్తింపు
## - నాగంపేటలో విషాద ఛాయలు..

**సూర్య గంభీరావుపేట**



మృతుడు నాగుల వినోద్ (ఫైల్)



ద్విచక్ర వాహనం లారీ ఢీకొని ఒకరు మృతి, మరొకరి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన కామారెడ్డి జిల్లా సమీపాన క్యాసంపల్లి మైసమ్మ వద్ద కరీంనగర్ -కామారెడ్డి ప్రధాన రహదారిపై మంగళవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామానికి చెందిన నాగుల వినోద్ కుమార్ జక్కుల దేవేందర్ లు ద్విచక్ర వాహనంపై కామారెడ్డి వెళ్తుండగా మార్గమధ్యలోని క్యాసం పల్లి మైసమ్మ ఆలయం వద్ద కరీంనగర్-కామారెడ్డి ప్రధాన రహదారిపై సిరిసిల్ల వైపు వస్తున్న లారీ కామారెడ్డి వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో నాగుల వినోద్ కుమార్ (30)అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదంలో గాయపడ్డ జక్కుల దేవేందర్ కు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు.అక్కడి నుండి మెరుగైన చికిత్స కొరకు హైదరాబాదు తరలించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.కాగా నాగంపేట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ముస్తాబద్ పోలీస్ స్టేషన్ను సందర్శించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఐపీఎస్

## - గ్రామాల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది పర్యటిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలి
## - డయల్ 100 కాల్స్ కు వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోని పరిష్కరించాలి
## - స్టేషన్ల పరిధిలోని రౌడి, హిస్టరీ షీటర్స్ పై నిఘా ఉంచుతూ తరచు తనిఖీ చేయాలి

**సూర్యముస్తాబాద్**

ముస్తాబద్ పోలీస్ స్టేషన్ను సందర్శించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఐపీఎస్ పోలీస్ స్టేషన్ల ఆవరణలో 5%౦% అమలు తీరు,విధులు నిర్వహిస్తున్న సిబ్బంది యొక్క వివరాలు అడిగి తెలుసుకుని,రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాలు క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం స్టేషన్ పరిధిలో పెండింగ్లో ఉన్న కేసులు,నమోదు అవుతున్న కేసుల వివరాలు,శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకొని,పెండింగ్లో ఉన్న కేసులపై రివ్యూ చేసారు.అనంతరం ఎస్పి గారు మాట్లాడుతూ... ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పోలీస్ విధులు ఉండాలని,పోలీస్ అధికారులు, సిబ్బంది స్టేషన్ పరిధిలోని గ్రామాలు,వార్డులు పర్యటిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలని అధికారులకు సూచించారు.డయల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది, అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని సమస్యలు పరిష్కరించాలని,పెట్రోలింగ్ సమయంలో స్టేషన్ పరిధిలోని చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని,రౌడి షీటర్స్,హిస్టరీ షీటర్స్,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా కఠినతరం చేయాలన్నారు.అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి,అక్రమ ఇసుక రవాణా, పిడియాస్ రైస్ అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై నిఘా పటిష్టం చేస్తూ గంజాయి నివారణకు పకడ్బందీగా చర్యలు చెపడుతు,గంజాయి వలన కలుగు అనర్ధాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు,డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు. ఎస్పీ గారి వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు శ్రీనివాస్,మొగిలి, ఎస్.ఐ ప్రేమనందం,సిబ్బంది ఉన్నారు.



# నేడే ఒడిశాలో సింగరేణి నైనీ బొగ్గు బ్లాక్ ప్రారంభం

**-13 దశాబ్దాల చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలోకి సింగరేణి**

**- గనిని లాంఛనంగా ప్రారంభించనున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు**

**- ఏడాదికి కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తి సామర్థ్యం గల అతి పెద్ద గని**

**- గని జీవితకాలం 38 ఏళ్ళు - సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడి**



**సూర్య సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ తన 13 దశాబ్దాల చరిత్ర లో తొలిసారిగా ఇతర రాష్ట్రంలో బొగ్గు తవ్వకాన్ని ప్రారంభించనుంది. ఒడిశా రాష్ట్రంలోని అంగూల్ జిల్లాలో సింగరేణి సంస్థకు కేటాయించిన నైనీ బొగ్గు బ్లాక్ ను నేడు (ఏప్రిల్ 16వ తేదీ) రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు వర్చువల్ గా ప్రారంభించనున్నట్లు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రం వరకే పరిమితమై బొగ్గు గనులు నిర్వహిస్తున్న సింగరేణి ఇప్పుడు నైనీ బొగ్గు బ్లాక్ ద్వారా ఇతర రాష్ట్రాల్లోకి అడుగు పెట్టడాన్ని ఒక చరిత్రాత్మక ఘట్టంగా పేర్కొన్నారు.

### తొమ్మిదేళ్ల సుదీర్ఘ నిరీక్షణ...:-

2016 మే నెలలో ఈ గనిని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారు సింగరేణికి కేటాయించినప్పటికీ, అన్ని రకాల అనుమతులు సాధించి, గనిలో తవ్వకం ప్రారంభించడానికి తొమ్మిదేళ్ళ సుదీర్ఘ కాలం నిరీక్షించాల్సి వచ్చింది. చివరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ,ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రత్యేక చొరవ చూపుతూ అప్పటి కేంద్ర బొగ్గు శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని, ప్రస్తుత బొగ్గు శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డిని క లిసి విజ్ఞప్తులు చేశారు. అలాగే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఒడిశా రాష్ట్రంలో ప్రత్యేకంగా పర్యటించి ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రితోనూ, సంబంధిత అధికారులతోనూ సంప్రదింపులు జరిపి గని ప్రారంభానికి మార్గం సుగమం చేశారు. దీంతో చివరికి సింగరేణీయుల చిరకాల స్వప్నం సాకారమైంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ వల్ల సింగరేణికి అతిపెద్ద బొగ్గు బ్లాక్ లభించింది. తద్వారా వార్షిక అధికోత్పత్తి సాధనకు మార్గం సుగమమై సంస్థ ఆర్థిక పటిష్టతకు దోహదపడనుంది.

### నైనీ బొగ్గు బ్లాక్ విశేషాలు :-

ఈ గనిలో 340.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు తవ్వితీయటానికి అవకాశం ఉంది.ఈ గని లో ఉత్పత్తి పూర్తిస్థాయికి చేరుకుంటే ఏడాదికి 10 మిలియన్ టన్నులు అనగా కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతుంది. సింగరేణిలో ప్రస్తుతం ఉన్న 17 ఓపెన్ కాస్ట్ గనుల కన్నా ఇదే అతి పెద్ద గని కానున్నది. ఏడాదికి కోటి టన్నుల చొప్పున 38 సంవత్సరాల పాటు ఈ గని నుండి బొగ్గు తవ్వి తీయనున్నారు. తెలంగాణలో ప్రస్తుతం గల సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో ఒక టన్ను బొగ్గు తవ్వి తీయడానికి సగటున 12 టన్నుల ఓవర్ బర్డెన్ (పై మన్ను) తొలగిస్తుండగా ఈ గనిలో మాత్రం ఒక టన్ను బొగ్గుకు కేవలం రెండున్నర క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తీస్తే సరిపోతుంది. కనుక ఈ గని సింగరేణికి లాభదాయకమైనదే అని భావిస్తున్నారు. ఈ గనిలో మేలైన జీ - 10 రకం నాణ్యమైన బొగ్గు లభిస్తోంది. ఈ గనిలో, ఓవర్ బర్డెన్ తొలగించడానికి, బొగ్గు తవ్వకానికి , బొగ్గు రవాణాకు సంబంధించి ఇప్పటికే కాంట్రాక్ట్ లను అప్పగించారు . ఇక్కడ ఉత్పత్తి చేసే బొగ్గును ప్రస్తుతం రోడ్డు మార్గం ద్వారా సమీపంలోని జరపడ రైల్వేసైడింగ్ కు రవాణా చేసి ,అక్కడి నుండి వినియోగదారులకు సరఫరా చేయనున్నారు. అయితే ఈ ప్రాంతంలోగల ఇతర బొగ్గు కంపెనీలతో కలిసి ఒక ప్రత్యేక 60 కిలోమీటర్ల రైలు మార్గాన్ని నిర్మించడం కోసం కూడా ప్రయత్నాలు ప్రారంభించారు. మరో మూడేళ్లలో ఇది కార్యరూపం దాల్చే అవకాశం ఉంది. నైనీ బొగ్గు బ్లాకు కోసం మొత్తం 2255 ఎకరాల భూమి సేకరించారు. దీనిలో 1935 ఎకరాల అటవీ భూమి, 320 ఎకరాల ప్రభుత్వ, ప్రైవేట్ భూమి ఉంది.

## యువ కార్మిక సదస్సు ను జయప్రదం చేయండి

**- ఏఐటియుసి ఆర్జీ-1 కార్యదర్శి ఆరెల్లి పోషం**



**సూర్య-గోదావరిఖని:**

సింగరేణి కార్మికుల హక్కుల సాధన, సంస్థ పరిరక్షణ కోసం ఈ నెల 20న పట్టణంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆర్జీ-1 బ్రాంచ్ ఆధ్వర్యంలో యువ కార్మిక సదస్సును నిర్వహించడం జరుగు తుందని బ్రాంచ్ కార్యదర్శి ఆరెల్లి పోషం తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఏరియా వర్క్ షాప్ లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లా డుతూ సింగరేణి కాలరీస్ కు సంబంధించిన బొగ్గు గనుల్లో కేవలం ఐదు సంవత్సరాల వరకు సరిపడ బొగ్గు నిల్వలు ఉన్నాయని, కొత్త గనులు వస్తేనే సింగరేణి కి మనుగడ ఉంటుందని వాస్తవ విషయాన్ని యువ కార్మికులు గమనించాలని కోరారు. కొత్త బొగ్గు బావులు రాకపోతే యువ కార్మికుల కు ఉద్యోగ భద్రత లేకుండా పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.సింగరేణి సంస్థ పరిరక్షణ, కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ఈ సదస్సులో పలు నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ సదస్సు కు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఖాసీం పాల్గొనడం జరుగుతుందని, యువ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని పోశం కోరారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఆర్జీ-1 బ్రాంచి ఆఫీస్ బేరర్ దొంత సాయన్న, డిపార్ట్మెంట్ కార్యదర్శి బలుసు రవి, నాయకులు చంద్ర మోహన్, రాజకిషోర్, ఊరడి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ బోల్తా పడి ఒకరి దుర్మరణం

**- మరొకరికి తీవ్ర గాయాలు**

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలంలో ఇసుక ట్రాక్టర్ బోల్తా పడి జక్కం భూమేష్(28)అనే వ్యక్తి దుర్మరణం చెందాడు. వివరాల్లోకి వెళితే తేదీ గాజులపేట,మెట్పల్లి కి చెందిన జక్కం భూమేష్, అతని వద్ద పనిచేస్తున్న మఠంవాడ,మెట్పల్లి చెందిన చింతల సాయిలు అను వారిద్దరూ కలిసి ఇసుక లోడుతో ఉన్న ట్రాక్టర్ తీసుకొని ఇసుకను ఇబ్రహీంపట్నంలో దింపిరావడానికి వెళ్లగా రేగుంట- ఇబ్రహీంపట్నం కెనాల్ ప్రక్కనగల దారిలో ఇబ్రహీంపట్నం గ్రామ శివారులో ట్రాక్టర్ బోల్తా పడి ట్రాక్టర్ టైర్ కింద జక్కం భూమేష్ పడటం వలన అక్కడికక్కడే మృతి చెందినాడు. సాయిలు కుడి కాలికి తీవ్రమైన రక్త గాయాలయ్యాయి. వెంటనే సాయిల్ ని చికిత్స నిమిత్తం మెట్పల్లి ప్రభుత్వ హాస్పిటల్ తీసుకెళ్లారు. మృతుడి భార్య ఫిర్యాదు ఇవ్వగా ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ ఎమ్మెల్యే దాసరి

**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు మండలం సుల్తానా పూర్ గ్రామంలో మంగళవారం స్వతంత్ర సమర యోధుడు, మాజీ సర్పంచ్ తానిపర్తి కాంతారావు సంతాప సభలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పాల్గొని కాంతారావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు . కాంతారావు సేవలు ఎనలేనవి అన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి మనోహర్ రెడ్డి తో పాటు మాజీ ఎం పీ పీ బాలాజీ రావు, తానిపర్తి స్రవంతి మోహన్ రావు, సంజీవరావు బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు

**సూర్య మంథని**



ఆర్టీసీ బస్సుల్లో అను కోకుండా అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు నివారణ చర్యలపై అగ్ని మాపక శాఖ అధికారులు ఆర్టీసీ కార్మికులకు అవగాహన కల్పించారు. అగ్నిమాపక శాఖ వారోత్సవాలలో భాగంగా మంగళవారం మంథని ఆర్ టి సి బస్ డిపోలో సిబ్బందికి, కార్మికులకు అగ్ని మాపక శాఖ ఆధ్వర్యంలో ప్రమాదాల నివారణ చర్యలపై వివరించారు. అగ్ని ప్రమాధాలు జరిగినపుడు ఎలా నివారణ చేయాలో, ప్రయాణికులు ఆర్ టి సి బస్సుల్లో ప్రయాణం చేసేటపుడు ఏదైనా ప్రమాదం సంబవించినప్పుడు సి.పి.ఆర్ ఎలా చేయాలో డ్రైవర్, కండాక్టర్ లకు అవగాహన కలిగించామని మంథని అగ్నిమాపక అధికారి శివశంకర వరప్రసాద్ పేర్కొన్నారు. అదే విధంగా ప్రయాణ ప్రాంగణాల్లోని ప్రయాణికులకు అగ్నిమపాక నివారణ కర పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది, లీడింగ్ ఫైర్ మన్ మేడ దేవేందర్, ఫైర్ మన్ నరేందర్, రఘు, డ్రైవర్ రమేష్, నాగరాజు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ ఎమ్మెల్సీలకు ఘన సన్మానం

**సూర్య- సుల్తానాబాద్**



బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా ఎమ్మెల్సీలుగా ఎన్నికైన మల్కా కొమురయ్య, చిన్న మైల్ అంజిరెడ్డి లను బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి ఎమ్మెల్సీలను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీలు మాట్లాడుతూ ఉత్తర తెలంగాణలో భారతీయ జనతా పార్టీ బలంగా ఉందనడానికి తమ విజ యమే సంకేతం అన్నారు. ఇదే స్ఫూర్తితో కార్యకర్తలు నాయకులు అందరూ కలిసి కట్టుగా పని చేసి వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడేందుకు కలిసి కట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితునికి ఎల్ఓసీ అంతజేత

**సూర్య ముత్తారం**



అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ లో చికిత్స పొందుతున్న వ్యక్తికి ఎల్ఓసి అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గంలోని ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన మహమ్మద్ చాంద్ పాషా అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆర్థికంగా లేకపోవడంతో చికిత్సకు సంబందించి రెండు లక్షల రూపాయల చెక్ ను బాధితులకి అందజేశారు. ఎంఆర్ఎఫ్ ద్వారా రెండు లక్షల చెక్కు అందజేసిన మంత్రి శ్రీధర్ బాబుకు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**సూర్య,రాయికల్**



రాయికల్ మండల చెర్లకొండ పూర్ బి.ఆర్.యస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా పార్టీ మండల అధ్యక్షులు బర్కం మల్లేష్, మండల,పట్టణ కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఈ నెల 27 న వరంగల్ లో కె.సి.ఆర్ తలపెట్టిన రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సమన్వయ కమిటీ సభ్యులు దువ్వాక సురేష్, భూపతి హరిష్ ,శ్రీధర్,లక్ష్మీ నారాయణ,శివకుమార్ , నరేష్,శంకర్,నాగరాజు,ధన్ రాజ్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నష్టాల పై విస్తృత ప్రచారం కల్పించాలి..

## - అదనపు కలెక్టర్ వేణు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల



ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. గోదావరిఖని ఆసుపత్రిలో 10 పడకల డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లా లోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని అదనపు కలెక్టర్ డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పెద్దపల్లి ఏసిపి జి. క్రిష్ణ, గోదావరిఖని ఏసిపి రమేష్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ అసెంబ్లీ నియోజక వర్గం, కరీంనగర్ రూరల్ మండలంలోని దుర్శెడ్ మరియు గోపాల్ పూర్ గ్రామాలలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జై బాపు... జై భీమ్.... జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా... వారు గడప గడప తిరుగుతూ... రాజ్యాంగం అనేది ప్రతి ఒక్కరికి వారి వారి పరిస్థితులను బట్టి సమాన హక్కులను కల్పించేలా... భారత దేశాన్ని రక్షించేదిగా రూపొందించిందని అలాగే... కాంగ్రెస్ ప్రభుత్వం స్వాతంత్రం తెచ్చినప్పటి నుండి చేసిన అభివృద్ధి పనుల గురించి అంతేకాకుండా... తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఈ 16 నెలల్లో చేసిన, చేస్తున్న పనుల గురించి ప్రతి ఒక్కరికి తిలియజేసారు. ఇట్టి కార్యక్రమంలో... కరీంనగర్ సుడా చైర్మన్ కొమటిరెడ్డి నరేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి, కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షులు కాంరెడ్డి రాంరెడ్డి, దుర్శెడ్ గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర హరీష్, గోపాల్ పూర్ గ్రామశాఖ అధ్యక్షులు తిరుపతి, ముత్యం శంకర్, పెంట శేఖర్, పర్వతం మల్లేశం, దుబ్బాసి హరీష్, గాలిపెల్లి రవీంధర్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షుడుగా రాజేంద్ర ప్రసాద్

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ హాకీ క్లబ్ కమిటి నూతన అధ్యక్షులుగా తోట రాజేంద్ర ప్రసాద్ ఏకగ్రీవంగా మంగళవారం ఎన్నికైనట్లు మాజీ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్ గుడ్డేలుగుల సమ్మయ్య లు తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా బొడిగె తిరుపతి గౌడ్, ఉపాధ్యక్షులుగా భూసారపు శంకర్, ఆరెల్లి రమేష్, వేముల రవికుమార్, ఎండి. యూసుఫ్, సహాయ కార్యదర్శులుగా శ్యాం సుందర్, సిహెచ్. రాజు, జి. ప్రదీప్, ఎన్. సాయి కృష్ణ, కోశాధికారిగా ఏం. రాజేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా కె. రాజేష్, సబ్బని విక్రమ్, యు. భాస్కర్ రెడ్డి, ఏం. వినయ్, పి. సాంబరాజు, కోచ్ గా ఎం. విక్రమ్, సలహాదారులుగా జి. సమ్మయ్య, పవన్ కుమార్, బి. రఘు, సిహెచ్. శ్రీనివాస్, కె. బిక్షపతి, ఇ. జాని, నల్ల బాలరాజు, కార్యవర్గ సభ్యులుగా పరబ్రహ్మం, సన్ని, వినీత్, విపుల్, రోహన్, రాజ్ కుమార్, వంశీ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా తోట రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా హాకీ కి తోడ్పాటు అందిస్తూ అనేక టోర్నమెంట్లు నిర్వహించామని, టోర్నమెంట్లు నిర్వహించేందుకు హాకీ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు సజ్జు తదితరులు పాల్గొన్నారు.

# అనాధాశ్రమానికి చేయూతగా నిలిచిన విశ్వశాంతి చిన్నారులు

**సూర్య,రాయికల్**

ఒకరికి సహాయం చేస్తే ఆ సహాయం మళ్ళీ మనకు తిరిగి చేరుతుందని అనుకున్నారేమో ఆ స్కూలు పిల్లలు. ఆ పిల్లలందరూ కలిసి డబ్బులు జమచేసి, తల్లిదండ్రులు లేని అనాధ పిల్లలకు ఆర్థిక సహాయం పాఠశాల ద్వారా అందించారు. రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో నాలుగవ తరగతి నుండి 9వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు గోదావరిఖని ప్రాంతం లోని ఎం డి హెచ్ డబ్ల్యు ఎస్ అనే అనాధ ఆశ్రమానికి విరాళంగా రూ .20,000/- (ఇరవై వేలు)రూపాయలు ఇవ్వడం జరిగింది. ఇట్టి విద్యార్థినీ విద్యార్థులకు ప్రోత్సాహకంగా మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్,పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత,విద్యాన్వేష్ ఉపాధ్యాయులు మహేష్, రంజిత్,షారూ,సంజన,ఇందుజా,రజిత,శృతి,శ్రీజ ,మనీషా, స్రవంతి,అపర్ణ,ప్రత్యూష,మమత,సహస్ర రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# నేడు ఏడు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

## - ఐకెపి ఎపీఎం గొట్టే స్వరూప, శాంతి శైలజ

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలంలో పలు గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభిస్తున్నామని ఐకెపి ఎపిఎం గొట్టే.స్వరూప తెలిపారు. బేగంపేట ఉదయం:8.30 గంటలకు, నవాబుపేటలో ఉదయం: 9 గంటలకు, లద్నాపూర్ లో ఉదయం:9.30 గంటలకు, రాజాపూర్ లో ఉదయం10 గంటలకు, రత్నపూర్ లో ఉదయం 10.30 గంటలకు. కల్వచర్లలో ఉదయం 11గంటలకు, లొంకకేసారం లో ఉదయం 11.30 గంట లకు ప్రారంభిస్తామని తెలిపారు. గురువారం ఉదయం 10.00 గంటలకు ముస్త్యాల మార్కెట్ సెంటర్ ను ప్రారంభిస్తామని ఆమె తెలిపారు.

### కమాన్ పూర్ లో 6 కేంద్రాలు...

కమాన్ పూర్ మండలం బుధవారం పలు గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని ఐకెపి ఎపిఎం శాంతి శైలజ తెలిపారు. ఉదయం 10 గంటలకు రాజాపూర్ లో, 10:30 గంటలకు గుండారంలో, 11 గంటలకు పేరపల్లిలో, సాయంత్రం నాలుగు గంటలకు కమాన్ పూర్, సిద్దిపల్లె, ములకలపల్లి లో కేంద్రాలను ప్రారంభిస్తామని ఆమె తెలిపారు.

# బదిలీ పై వెళ్ళుతున్న అధికారికి ఆత్మీయ సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ–2 ఏరియా జీఎం కార్యాలయంలో ఏరియా సర్వే అధికారిగా విధులు నిర్వహించి మందమర్రి ఏరియాకు బదిలీపై వెళ్ళుతున్న బుక్య దేశాయిని జీఎం కార్యాలయం నందు అఫిషియేటింగ్ జనరల్ మేనేజర్ ఏం.రాముడు, ఏరియాలోని అధికారులు శాలువాలతో సన్మానించి జ్ఞాపిక అంద జేశారు. బదిలీ అనేది ఉద్యోగి జీవితంలో సాదారణమైన విషయమని, ఆర్జీ–2 ఏరియాలో వీరు ఎంతో సమర్ధ వంతంగా పని చేశారని బదిలీపై వెళ్ళిన చోట కూడా ఇదే విధమైన పని విధానాన్ని అవలబించి మంచి పేరు తెచ్చుకోవాలని అఫిషియేటింగ్ జనరల్ మేనేజర్ ఏం.రాముడు అన్నారు. ఈ కార్యక్రమములో ఓసీపీ–3 ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, ఏజీఎం వర్క్ షాప్ ఎర్రన్న, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం పర్సనల్ %ఆ% అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బదోపాధ్యాయ, డిజిఎం స్టోర్స్ సుజన్ మెహ్రా, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, ఎస్ఇ పర్చేజ్ పండరీనాథ్, పర్యావరణ అధికారి సురేష్ బాబు, ఇఇ సివిల్ వినయ్ సాగర్,ఐటీ ప్రోగ్రామర్ అశ్వని తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేయాలి


**సూర్య,రాయికల్**

రాయికల్ మండల చెర్లకొండాపూర్ బి.ఆర్.యస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా పార్టీ మండల అధ్యక్షులు బర్కం మల్లేష్, మండల,పట్టణ కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఈ నెల 27 న వరంగల్ లో కె.సి.ఆర్ తలపెట్టిన రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సమన్వయ కమిటీ సభ్యులు దువ్వాక సురేష్, భూపతి హరిష్ ,శ్రీధర్,లక్ష్మీ నారాయణ,శివకుమార్ , నరేష్,శంకర్,నాగరాజు,ధన్ రాజ్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయండి

## - మాజీ ఎమ్మెల్యే: రసమయి బాలకిషన్

**సూర్య - మానకొండూర్ :**




ఈనెల 27న జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మానకొండూరు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం ఏర్పడింది టిఆర్ఎస్ పార్టీ అని, గులాబీ జెండా ఎగురవేసి 25 సంవత్సరాలు పూర్తయినదని, పదవులను త్యాగం చేసి తెలంగాణ తెచ్చుకున్నమన్నారు. ఈ నెల 27వ తేదీన వరంగల్ లో భారీ బహిరంగ నిర్వహిస్తున్నామని, ఈ సభకు సుమారు మానకొండూరు నియోజకవర్గం నుండి 10,000 మంది ప్రజలు రావడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఉదయం 10 గంటలకు గ్రామాల్లో గులాబీ జెండా ఎగురవేసి సభకు బయలుదేరి రానున్నారని చెప్పారు. ఒక రోజు ముందే ట్రాక్టర్ల ద్వారా, కాలినడకన సభకు కొందరు అభిమానులు బయలుదేరుతున్నట్లు చెప్పారు. పార్టీ రజాతోత్సవ సభను అడ్డుకోవాలని చూస్తున్నారని కచ్చితంగా సభను నిర్వహిస్తామన్నారు. రేవంత్ రెడ్డి తాటాకు చప్పులకు భయపడేది లేదని, చట్ట ప్రకారం సభను నిర్వహించి సభను విజయవంతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, నాయకులు రామంచ గోపాల్ రెడ్డి, ఎరుకల శ్రీనివాస్ గౌడ్,గుర్రం కిరణ్ గౌడ్, నెల్లి శంకర్, ఇస్కూల్ల ఆంజనేయులు,పిండి సందీప్,బోడ శేఖర్,రెడ్డి సంపత్ రెడ్డి,గోపు ఈశ్వర్ రెడ్డి, పున్నం మల్లయ్య తదితరులు, ఉన్నారు..

# వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి.

**మల్యాల సూర్య**



వరికోతలు ప్రారంభమై ఇరవై రోజులు అయినా కొనుగోలు కేంద్రాలని ప్రారంభించడం లేదని బిజెపి మండల అధ్యక్షులు గాజుల మల్లేశం అన్నారు రైతులు దాన్యాన్ని కేంద్రాలలో కుప్పలు పోశారు ప్రభుత్వం ఇంతవరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభిచక పోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం,అధికారులు వెంటనే స్పందించి వరి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు మండలంలో సగానికి పైగా వరి కోతలు పూర్తి అయ్యాయని కానీ ఇంతవరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల మిల్లర్లు ఆసరాగా చేసుకొని రైతులు ఆరుగాలం పండించిన పంటను 1800 నుంచి 2000 వరకు లోపు తక్కువధరకు కొనుగోలు చేసి రైతులను నిండా ముంచుతున్నారని అన్నారు.

# అధికారం కోసమే ప్రాకులాటా...అభివృద్ధి శూన్యం...మంత్రిగా విఫలం...

## -16నెలలుగా తెలంగాణ చౌక్ రోడ్డు పూర్తి చేయలే
## -మంత్రి హోదాలో పైసా పని చేయని ఎమ్మెల్యే
## -నోట్ల సంచులతో ఓట్లు దండుకోవడం అలవాటైంది
## -బీ.ఆర్.ఎస్ హయాంలోనే రోడ్డుకు రూ.300 కోట్లు
## -మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**సూర్య, సెంటినరీ కాలనీ**

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16నెలల కాలంలో అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో మంత్రి పూర్తిగా విఫలం అయ్యారని మంథని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. రామగిరి మండలం సెంటనరీకాలనీ తెలంగాణ చౌక్ లో అసంపూర్తిగా ఉన్న కల్వర్టు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో పెద్దపల్లి కాటారం వరకు డీఎంఎఫ్టీ ద్వారా రూ.300కోట్ల నిధులు మంజూరీ చేయించి రోడ్డు పనులు ప్రారంభించామని తెలిపారు. 70 నుంచి 80శాతం రోడ్లు పనులు పూర్తి కాగా టెన్‌మీటర్స్‌అని కొంత ఏరియా, గ్రామాల్లో సెంటర్ లైటింగ్, డివైడర్లు, డ్రైనేజీల పనులు తీసుకురావడంతో 20శాతం పనులు మిగిలిపోయాయని అన్నారు. అయితే తెలంగాణ చౌక్ వద్ద చేపట్టిన కల్వర్టు వద్ద రోడ్డు పనులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని, మంథని ఎమ్మెల్యే ఈ రహదారి గుండానే రాకపోకలు సాగిస్తున్నా పూర్తి చేయడం లేదన్నారు. కాంట్రాక్టర్, సంబంధిత శాఖ ఈఈలతో మాట్లాడితే బిల్లులు రాక పనులు చేయలేకపోతున్నామని చెబుతున్నారని, కనీసం బిల్లులు ఇప్పించి పనులు పూర్తి చేయించకపోవడం సిగ్గు చేటు అన్నారు. 16మాసాల క్రితం శిలాఫలకం వేసిన పనులు పూర్తి చేయకుండా మళ్లీ మంత్రి శిలాఫలకాలు వేస్తున్నాడని, కమాన్‌పూర్ మండలంలో ఎమ్మార్వో ఆఫీస్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారని ఆయన విమర్శించారు. ప్రజలు ఓట్లు వేస్తనే మంత్రి పదవి వచ్చిందనే విషయాన్ని మంథని ఎమ్మెల్యే గుర్తించాలన్నారు. 16నెలలుగా రోడ్డు పూర్తి చేయనందుకు మంథని ఎమ్మెల్యే సిగ్గుపడాలన్నారు.మంత్రి పదవి వచ్చిన తర్వాత 16సార్లు విదేశాలకు వెళ్లిన మంథని ఎమ్మెల్యే రాష్ట్రాన్ని ఇతర దేశాల్లాగే తీర్చిదిద్దుతానని మాట్లాడుతున్నాడని, ముందు మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు. బుల్లెట్ ప్రూఫ్, నల్ల అద్దాల కార్లతో తిరుగడమంటే ప్రజలను, సమస్యలను చూడకుండా వెళ్లడం కాదనే విషయాన్ని గుర్తించాలన్నారు.ప్రజల ఓట్లతో గెలిచిన నాయకుడికి పెద్ద పదవి వస్తే ఆ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు అక్కడి ప్రజలకు మేలు చేసే పనులు చేస్తారని, కానీ ఇక్కడ మాత్రం అందుకు బిన్నంగా జరుగుతోందన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధ జరుగకపోగా ఒక్క పైసా ప్రజలకు ఉపయోగపడే పని చేయలేదని, 16మాసాల్లో 16మందికి ఉద్యోగ కల్పించకపోగా ఒక్క ఇండస్ట్రీ కూడా స్థాపించే ఆలోచన చేయాలన్నారు. ప్రజల ఓట్లేసి గెలిపిస్తే ఆ ప్రజల కోసం అనునిత్యం పనిచేయాలే కానీ వారిని ఇబ్బందులకు గురి చేయవద్దన్నారు. 16నెలల కాలంలో ఈ రోడ్డు పనులను పూర్తి చేయలేదని, ఓడేడ్ బ్రిడ్జి గురించి పట్టించుకోవడం లేదని అన్నారు. దేశాలు తిరుగుడు మానుకుని ప్రజల సమస్యల గురించి ఆలోచన చేయాలని హితవు పలికారు. ఎన్నికలు వస్తేనే నోట్ల సంచులతో వచ్చి ఓట్లు దండుకోవడం ఎమ్మెల్యేకు అలవాటు అయిందని, ఆయన నీతిని ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఓటు విలువ తెలుసుకోకపోవడం మూలంగానే అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని, మన ఓటును మనమే వేసుకోవాలని అన్నారు.మనలో చైతన్యం వస్తే అభివృద్ధి జరుగుతుందని, ఎంతో చైతన్యం ఉన్న రామగిరి మండలం నుంచి నియోజకవర్గంలో మార్పు మొదలు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటికైనా మంథని ఎమ్మెల్యే కళ్లు తెరిచి 40ఏండ్లుగా ఓట్లేసి అధికారం, పదవులు ఇస్తున్న మంథని ప్రజల గురించి ఆలోచన చేయాలని, అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రామగిరి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు శంకేశి రవీందర్, మాజీ జెడ్పిటిసి మేదరవైన కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ పూదరి సత్యం, పట్టణ శాఖ అధ్యక్షులు కాపరబోయిన భాస్కర్, అల్లం తిరుపతి, పింగిలి సంపత్ రెడ్డి, రోడ్డ శ్రీనివాస్, దామెర శ్రీనివాస్, వేగోళపు మల్లయ్య, బుర్ర శంకర్, వేముల రవిశంకర్, బత్తిని ప్రశాంత్, వివి గౌడ్, మేడగోన రాజన్న, వేల్పుల కుమార్, కలవేన సదానందం, ఇజ్జగిరి సాకేత్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.. చొప్పదండి ప్రకాష్

**సూర్య సిరిసిల్ల టౌన్**




కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి సర్కార్ భారత రాజ్యాంగాన్ని ఖూనీ చేసే ప్రయత్నం చేస్తుందని దీనిని ప్రతి ఒక్కరు తిప్పి కొట్టాల్సిన బాధ్యత ఉందని సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రకాష్, ఇన్చార్జి అవేజ్ అన్నారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరు గ్రామంలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు అనంతరం కార్యకర్తలు వార్డులలో తిరుగుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని నినాదాలు చేశారు ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకులూరి బాలరాజు కార్యక్రమాలు ఇంచార్జ్ అవేజ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నమైనదని అన్నారు బిజెపి మరోసారి అధికారులకు వస్తే భారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్పు చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజలంతా మేల్కొని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు పిలుపునిచ్చారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకై బ్లాక్ స్పాట్ ల పరిశీలన

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండల పరిధిలో గల కల్వచర్ల శివారు నుండి రామయ్య పల్లి వరకు గల ఆర్&బి మెయిన్ రోడ్డు పై తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలను మంగళవారం స్థానిక ఎస్.ఐ చంద్రకుమార్, ఆర్ అండ్ బి ఏ.ఈ సాయి తేజతో సంయుక్తంగా పరిశీలించడం జరిగింది. ప్రమాదాలు జరగడానికి రోడ్లపై గల ఇంజనీరింగ్ లోపాలను గుర్తించి ఏ విధమైన భద్రత చర్యలు చేపట్టాలో సూచించడం జరిగింది. అదేవిధంగా ఎస్సై చంద్రకుమార్ మాట్లాడుతూ వాహన చోదకులు ట్రాఫిక్ నియమాలను పాటించాలని ,డ్రంక్ అండ్ డ్రైవ్ చేయరాదని సూచించడం జరిగింది.

# నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని తహసిల్దార్ కు వినతి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయా లని భారతీయ జనతా పార్టీ ఆధ్వ ర్యంలో మంగళవారం కాల్వ శ్రీరా ంపూర్ తాహసిల్దార్ పుల్లూరి జగదీశ్వర్ రావు కు వినతి పత్రం అందజే శారు. మండలంలోని రేషన్ షాపుల పరిధిలో ఎలాంటి ఆసరా లేని వృద్ధుల కు రేషన్ బియ్యం మానవతా దృక్పథంతో ఇంటి వద్దకు వెళ్లి ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. అదేవిధంగా వృద్ధులకు పెన్షన్ మినీ బ్యాంకు లేదా పోస్ట్ ఆఫీస్ ద్వారా ఇంటి వద్దనే అందించాలని. పూరి గుడిసెలలో నివసించే వారికి ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని రాజకీయ ప్రమేయం లేకుం డా ఎంపిక చేయాలని కోరారు. అంగన్వాడి కేంద్రాలకు పక్కా భవనాలు లేక, మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని, ఉపాధి హామీ కూలీలకు గత రెండు నెలల కాలంగా కూలి వేతనం చెల్లించకుండా ఆలస్యం కావడంతో ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, రేషన్ షాపుల ముందు గరీబ్ కళ్యాణ్ అన్నా యోజన పథకాల ఫ్లెక్సీలను ముందు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు తాహసిల్దార్ పుల్లూరి జగదీశ్వర్ రావు ను వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ తాము ఇచ్చిన వినతిపత్రంలో ని పలు సమస్యలపై తాహసిల్దార్ జగదీశ్వర్ రావు వెంటనే స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గూడెపు జనార్దన్ రెడ్డి నాయకులు సల్వాల బాలకృష్ణ ,ముల్కోజ్ వెంకటేశ్వర్లు, చిక్కుల శివకుమార్ ,బేతు కుమార్, సల్వాల బాలకృష్ణ, ఓర్పుల శ్రీనివాస్ ,గడ్డం అనిల్, కూసరాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన పేదలకు సాయం చేయడం సంతోషకరమైన విషయం

## -ఐ.ఎన్.టి.యు.సి ఉపాధ్యక్షులు కోటా రవీందర్ రెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఐఎన్టియుసి అర్జీ త్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి జన్మదిన దినోత్సవాన్ని పురస్కరించుకొని కల్వచర్ల గ్రామంలో నివాసం ఉంటున్న మూడు నిరుపేద కుటుంబానికి ఒక నెలకు సరిపడ నిత్యవసర సరుకులు మంగళవారం అందజేయడం జరిగింది. మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ మేము నిర్వహిస్తున్న కార్యక్రమాలు పత్రికల, సామాజిక మాధ్యమాల చూసి పేదవారి సహాయం చేయాలనే సంకల్పంతో కోట రవీందర్ రెడ్డి అభినందనీయమని తెలిపారు.అంతరం కోట రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి,సింగరేణి యువబలగం ప్రతినిధి మేకల మారుతి యాదవ్ ఆధ్వర్యంలో నిజమైన పేదలను గురించి సహాయం చేయడం అభినందనీయమన్నారు. అందులో భాగంగా ఈరోజు నేను నా పుట్టిన రోజు సందర్భంగా నా వంతుగా సహాయం చేస్తానని గంట వెంకటరమణ రెడ్డికి తెలపడం జరిగింది.ఇతరులు కూడా మీ శుభకార్యాలలో పెద వారికి సహాయం చేసే విధంగా ఆలోచించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి సెంట్రల్ నాయకులు బెల్లం శ్రీనివాస్,బత్తుల రమేష్, పన్నూరు మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి, వేముల తిరుపతి,అనవేన శ్రీనివాస్, శంకర్ ముదిరాజ్ ,కోట నికిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్ పైనుంచి కింద పడి వ్యక్తి మృతి

**సూర్య పెగడపల్లి**



సైకిల్ పైనుంచి కింద పడి వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై సిహెచ్ రవికిరణ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన వడ్లూరి మల్లయ్య 59 సంవత్సరాలు గల వ్యక్తి మంగళవారం సాయంత్రం ఇంటి వద్ద నుండి సైకిల్ పై బయలుదేరి చెరువు కట్ట వైపు వెళుతున్న క్రమంలో ఎండ ప్రభావానికి స్పృహ తప్పి సైకిల్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఆపి ఉన్న ట్రాక్టర్ డబ్బాకి సైకిల్ తాకి వెనుకకు పడడంతో తల వెనుక భాగంలో రాయి తగిలి తలకు రక్త గాయాలు అవగా, గ్రామస్తులు ఆంబులెన్స్ కి ఫోన్ చేయగా అంబులెన్స్ సిబ్బంది వచ్చి చూసేసరికి మృతి చెందాడని తెలిపారు. మృతుని కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ప్రజల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు

## -తహసీల్దార్ వాసంతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రజల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తహసిల్దార్ ముస్త్యాల వాసంతి అన్నారు.కమాన్‌పూర్ మండల తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం చలివేంద్రాన్ని తహసిల్దార్ ఎం.వాసంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చి వెళ్లే ప్రజల కొరకు చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. వేసవిలో తీవ్ర ఎండలు ఉండడంతో దూర ప్రాంతాల నుండి వచ్చే వారికి కార్యాలయంలోనే చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ స్రవంతి ,సీనియర్ అసిస్టెంట్ సతీష్, సిబ్బంది శ్రీనివాస్ ,ప్రదీప్, గోస్కుల రజిత తదితరులు పాల్గొన్నారు.

# జై బాబు జై భీమ్ జై సమిధన్ కార్యక్రమంలో పాల్గొన్న జువ్వాడి

**సూర్య ఇబ్రహీంపట్నం**

జై బాబు జై భీమ్ జై సమిధన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జువాడి రాష్ట్ర నాయకులు కాంగ్రెస్ పార్టీ కృష్ణారావు హాజరైనారు. వారు భారత రాజ్యాంగాన్ని రాసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ ఆశయాలను ఆచరిస్తూ ఉన్నతమైన విద్యను అందుకొని ఉన్నతమైన శిఖరాలకు చేరాలని అప్పుడే అందరూ బాగుపడతారని ఈ జై బాపూజీ జై భీమ్ జై సవిధాన్ అనే ప్రోగ్రాం ని కాంగ్రెస్ పార్టీ ప్రతి గడపగడపకు ఈ కార్యక్రమాన్ని తీసుకుపోవాలని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మాజీ ఎంపీపీ నేరల దేవేందర్ మార్కెట్ డీసీసీ మాజీ కార్యదర్శి పిట్ట లింబాద్రి వెంకటాద్రి తరి రామానుజన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుమ్మల్ల రమేష్ రావుల గణేష్ భాస్కర్ రెడ్డి కొనకంటి వెంకటి శంకర్ రెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షులు దూదిగా గంగాధర్ బుర్రి ముత్తన్న వేస్ట్ రాజారెడ్డి ఎద్పల్లి గంగారెడ్డి పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

### - గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరాలి - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**సూర్య మంథని**

ఛలో వరంగల్ బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు మంథని నియోజకవర్గం నుంచి గులాబీ శ్రేణులంతా పెద్ద ఎత్తున తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. కాటారం, మల్హర్, మహాముత్తారం, మహదేవ్ పూర్, పలిమెల మండలాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులతో ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని సన్నాహక సమావేశం నిర్వహించి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ దిశ నిర్దేశం చేశారు.అనంతరం భీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీగా పుట్టి 24 సంవత్సరాలు పూర్తి చేసుకున్న బిఆర్ఎస్ పార్టీ, ప్రస్తుతం 25 సంవత్సరం లో విజయవంతంగా



అడుగు పెడుతున్న సందర్భంగా అధినేత కేసీఆర్ పిలుపు మేరకు ఏప్రిల్ 27 న నిర్వహించబోయే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 27 గులాబీ జెండా పార్టీ పండుగ రోజని, ఆ రోజు గ్రామ గ్రామాన గులాబీ జెండాలు రెపరెపలా డాలని అన్నారు. మంథని నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో భీఆర్ఎస్ కార్యకర్తలు గులాబీ జెండా ను ఆవిష్కరించాలన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని అంశాల్లో విఫలమవుతోందని, హామీల అమలు దగ్గర నుంచి, పాలనా పరమైన నిర్ణయాల వరకు అభాసుపాలవుతోందని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తే సహించేది లేదని, కార్యకర్తలకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు, కేసీఆర్ గారి స్పీచ్ కోసం ప్రజలంతా ఉత్కంఠంగా ఎదురు చూస్తున్నారన్నారు, ఎప్పటికైనా తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అన్నారు, ఈనెల 27న వరంగల్ లో జరగనున్న భీఆర్ఎస్ రజతోత్సవ సభకు సకాలంలో చేరుకునేలా అంతా సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జక్కు రాకేష్, కుంభం రాఘవ రెడ్డి, లింగంపల్లి శ్రీనివాసరావు, సోమ శాంత కుమార్, జువ్వాజి తిరుపతి, శ్రీపతి బాపు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రికెట్‌లో విజేతగా నిలిచిన విలాసాగర్ యువత

**సూర్య బోయినపల్లి**

మండలం విలాసాగర్ గ్రామ యువకులు, జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్లో ప్రథమ స్థానంలో నిలిచి కప్పును కైవసం చేసుకున్నారు. మల్లాపూర్ గ్రామంలో ఫ్యాక్స్ చైర్మన్ వేసి రెడ్డి దుర్గా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు గత నెల మార్చి 16 నుండి ఏప్రిల్ 14 వరకు జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు జరిగాయి . ఈ పోటీలలో ఫైనల్ మ్యాచ్‌కి మల్లాపూర్ ఆదిత్య జట్టుపై విలాసాగర్ జట్టు సోమవారం జరిగిన ఫైనల్ మ్యాచ్లో తలపడి అద్భుతమైన ఆట తీరును, వారిలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని విలాసాగర్ యువత క్రికెట్ మైదానంలో ప్రదర్శించి 30 పరుగుల తేడాతో విజయకేతనం ఎగురవేసి ప్రథమ జట్టుగా నిలిచి కప్పును కైవసం చేసుకున్నారు. ఈ పోటీలలో మొదటి స్థానంలో నిలిచేందుకు హై స్కూల్ పీడీ ప్రభాకర్ ఆటను తిలకిస్తూ ఎప్పటికీ అప్పుడు యువ జట్టును ప్రోత్సహిస్తూ ఉత్సాహపరిచారు. ఈ పోటీల బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి జిల్లా యువజన సంఘాల నాయకులు కరీంనగర్ కార్పొరేషన్



16 డివిజన్ మాజీ కార్పొరేటర్, మల్లాపూర్ వాస్తవ్యులు బోనాల శ్రీకాంత్ బహుమతులను అందజేశారు.మంగళవారం అట్టి కప్పును విలాసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు ఈ పోటీలలో రాణించినందుకు గుర్తింపుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు బొలగం శ్రీనివాస్ కు, ఉపాధ్యాయ బృందానికి కప్పును అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఇల్లందుల లచ్చయ్య గ్రామ కార్యదర్శి మిడిదొడ్డి శ్రీనివాస్‌తోపాటు ఉపాధ్యాయులు రాజిరెడ్డి, వెంకట హనుమాన్, సురేందర్ రెడ్డి, మోహన కృష్ణ, జ్యోష్న రాణి,మధుసూదన్, ప్రకాష్, పిడి ప్రభాకర్, స్వర్ణలత శమంతకమణి తదితరులు పూర్వ విద్యార్థులను అభినందించి ప్రశంసించారు. ఇలాంటి కప్పులు మరెన్నో విలాసాగర్ విద్యార్థులు యువత తీసుకురావాలని, అన్ని క్రీడల్లో రాణించి నప్పుడే యువతకు గుర్తింపు లభిస్తుందని, క్రీడలు శరీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి ఎంతోగానో దోహదపడతాయని, మట్టిలో మాణిక్యాలుగా గ్రామీణ క్రీడాకారులు మిగిలిపోకుండా వివిధ క్రీడల్లో రాణించి గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని హెచ్ఎం బొలగం శ్రీనివాస్‌తో పాటు ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు ఈ సందర్భంగా కోరారు. సోమవారం ప్రథమ బహుమతి కైవసం చేసుకున్న విలాసాగర్ యువత గ్రామ పొలిమేర నుండి పెద్ద ఎత్తున ఉల్లాసంగా నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించి గ్రామస్తుల ఆశిస్సులు పొందారు. ఈ పోటీలలో విజేతగా నిలిచిన వారిలో పూర్వ విద్యార్థులు క్రీడాకారులు కెప్టెన్ పవన్,సాయి, ఆర్ వెంకటేష్, వైస్ కెప్టెన్ కనకయ్య, వెంకటేష్, అరవింద్, రాజు, బాషా, సిద్దు, రాకేష్,అంజి, వినయ్, స్వదేశ్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# ఇంటి పన్ను కలెక్షన్‌లో 6వ స్థానంలో పెద్దపల్లి జిల్లా

### - రూ. 6.95 కోట్ల వసూల్లు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రాష్ట్రంలో ఇంటి పన్నుల కలెక్షన్‌లో పెద్దపల్లి జిల్లా 6వ స్థానంలో నిలిచింది.2024-25వ ఆర్థిక సంవత్సరంలో 13 మండలాలో 266 గ్రామ పంచాయతీలు ఉండగా రూ.7,21,28, 504లు డిమాండ్ ఉండగా, రూ. 6,94,84, 782లు వసూలు అయినట్లు జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య తెలిపారు. మండలాల వారిగా ఇంటి పన్నులు వసూళ్ల ఈ విధంగా ఉన్నాయి. ముత్తారం మండలంలో 15 గ్రామ పంచాయతీలు ఉండగా రూ.32,42,510ల డిమాండ్‌కి రూ. 32,55,502లు, కాల్వ శ్రీరాంపూర్‌లో 24 గ్రామ పంచాయతీలకు రూ. 59,46,078లకు 59,49,326లు, అంతర్గంలో 16 గ్రామ పంచాయతీలకు రూ.46,96,585 లకు 46,88,106లు, పెద్దపల్లిలో 30 గ్రామ పంచాయతీలకు 1,11,12,505లకు రూ. 1,10,31,896లు, ఎలిగెడులో 12 గ్రామ




పంచాయతీలకు రూ. 21,51,767 లకు రూ. 21,07,097లు,పాలకుర్తిలో 17 గ్రామపంచాయతీ లకు రూ.59,15,622లకు రూ.57,66, 078 లు, రామగిరి లో 17 గ్రామ పంచాయతీ లకు రూ. 56,47,105 లకు రూ. 54,88,211 లు, మంథని లొ 35 గ్రామ పంచాయతీ లకు ఉండగా రూ. 37,81,404 లకు రూ. 36,39, 499 లు సుల్తానాబాద్ లో 27 జీపీ లకు రూ. 88,87,114 లకు రూ. 85,02,953 లు ధర్మారం లో 29 గ్రామ పంచాయతీ లకు రూ. 71,82,346 లకు రూ. 67,95,210 లు ఓదెల లో 22 గ్రామ పంచాయతీ లకు రూ.69,16,247 లకు రూ. 65,28,879 లు జూలపల్లి లో 13 గ్రామ పంచాయతీ లకు రూ. 25,39,552 లకు రూ. 22,49,021 లు, కమాన్ పూర్ లో 9 గ్రామ పంచాయతీ లకు 41,02,669 లకు రూ. 34,83,004 ల ఇంటి పన్ను వసూలు అయ్యాయని తెలిపారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, లోకల్ బాడీ అదనపు కలెక్టర్ అరుణ శ్రీ ఆదేశాలతో మంథని, పెద్దపల్లి డీ.ఎల్.పి.ఓ లు కొమ్మెర సతీష్, వేణు గోపాల్ లు, ఎంపిడీఓ లు పంచాయతీ కార్యదర్శిల సహకారం తో ఈ ఇంటి పన్ను వసూళ్లు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరికీ ఆయన కృజ్ఞతలు తెలిపారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య ఇబ్రహీంపట్నం**

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో వరి కొనుగోలు కేంద్రాన్ని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గోవి, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి, నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

- డాక్టర్ రజిత

**సూర్య బోయినపల్లి**

కలెక్టర్ ఆదేశాలతో బోయిన పల్లి మండలంలోని కోదురు పాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో రికార్డులను, మందులను పరిశీలించి సిబ్బందికి సమయపాలన పాటించాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ రేణు ప్రియాంక, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## స్వీపర్ స్కావెంజర్స్‌ల సమస్యలను పరిష్కరించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

ప్రభుత్వ పాఠశాల స్వీపర్ స్కావెంజర్స్ కార్మికులు ఏఐటీ యూసీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యా లయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.గత 8 నెలల నుండి జీతాలు రాక బయట వాళ్ల దగ్గర అప్పులు చేసి కుటుంబాన్ని పోషించు కోవడం జరుగుతుందని,ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన తర్వాత అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసి నియమించినటువంటి స్వీపర్స్ అండ్ స్కావెంజర్స్ జీతాలు రాక నెలలు తరబడి అప్పులు చేసి కుటుంబాన్ని పోషించుకోవడం జరుగుతుందన్నారు. తెలంగాణలో అన్ని జిల్లాలలో జీతాలు జమ చేయడం జరిగిందని, సిరిసిల్ల జిల్లాలో 8 నెలల 15 రోజుల జీతాలు ప్రభుత్వం చెల్లించాలనీ ఇప్పటి వరకు చెల్లించకుండా గత నాలుగు సార్లు వినతి పత్రం ఇచ్చినప్పటికీ మా సమస్య పరిష్కారం కాలేదని వెంటనే వారిని ఆదుకోవాలని జిల్లా కన్వీనర్ మీసం లక్ష్మణ్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాజు, నరసవ్వ, లత, నడిబొట్లు లక్ష్మి, లత మల్లేశం, దేవయ్య రజిత, లావణ్య, ప్రమీల, ఇందిరా జ్యోతి, తేజస్విని రాజేశ్వరి, నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వాహనాల ధ్వంసం

**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణం లోని వాసుదేవ టవర్ వద్ద మంగళవారం రోడు ప్రమాదం చోటుచేసుకుంది. అతి వేగంగా వచ్చిన స్విఫ్ట్ డిజైర్ కారు ఇన్నోవా వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో అదుపుతప్పిన ఇన్నోవా అక్కడ నిలిపి ఉన్న పలు వాహనాలపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో పలు వాహనాలు తీవ్రంగా ధ్వంసమైయ్యాయి. అదృష్టవశాత్తు వాహనాల్లో ఎవరూ లేక పోవడంతో ప్రాణ నష్టం తప్పింది. స్థానికుల సమాచారం ప్రకారం, స్విఫ్ట్ డిజైర్ వాహన దారుడు మద్యం మత్తులో ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదంతో ట్రాఫిక్‌కు స్వల్ప అంతరాయం కలిగింది.

## బీసీ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడుగా మూగ సాయిలు ఎన్నిక

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ కాంగ్రెస్ పట్టణ బీసీ కమిటీని మంగళవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆదేశానుసారం ఎన్నుకోవడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నారాగౌడు తెలిపారు.పట్టణ అధ్యక్షుడిగా మూగ సాయిలు, ఉపాధ్యక్షుడిగా నర్వ వినోద్,కార్యదర్శిగా విటూరి శశాంత్,జనరల్ సెక్రెటరీగా ప్రదీప్ కుమార్,మంగలి బాలకిషన్,కార్యవర్గ సభ్యులుగా కమ్మరి సాయిలును ఏకగ్రీవముగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జొన్నల రాజు, లింగంపేట్ పట్టణ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, మండల మైనార్టీ అధ్యక్షుడు అఫ్రోజ్,లింగంపేట్ మండల బీసీ కమిటీ అధ్యక్షులు దర్శనం సాయిలు,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్,కమిటీ సభ్యులు వంజరి ఎల్లమ్మయ్య,కౌడ రవి,భాస్కర్ గౌడ్,ఏదుల్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూలీల స్థానంలో హార్వెస్టర్ యంత్రాలు

- వరి పంట కోస్తున్న యంత్రాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



వ్యవసాయంలో కూలీల పాత్ర తగ్గిపోతుంది. యంత్రాల పాత్ర తీవ్రంగా పెరుగుతుంది. వరి పంట చేతికి అందడంతో కోతలు ప్రారంభమయ్యాయి. పలు గ్రామాలలో హార్వెస్టర్ యంత్రాల వరిని కోస్తున్నాయి. ఒక ఎకరమును ఒక గంట పావులో ఈ యంత్రం కోయడానికి రూ.2500, వరి ధాన్యం తీసుకొని పోవడానికి రెండు ట్రాక్టర్లకు రూ.1200 చొప్పున ఒక ఎకరం పంటకు రూ.3700 ఖర్చు అవుతుంది.తక్కువ సమయంలో వరి పంట ను కోస్తున్న దృష్ట్యా రైతులందరూ ఈ హార్వెస్టర్ యంత్రాలు చుట్టూ తిరుగుతున్నారు.

# ఇంటర్ లో సంస్కృతం ద్వితీయ భాష ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలి

## - నంది అవార్డు గ్రహీత,సాహితి వేత్త గుండెల్లి నీలకంఠం

**సూర్య గంభీరావుపేట**

రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ విద్యలో సంస్కృతాన్ని ద్వితీయ బోధన భాషగా ప్రవేశపెట్టా లని రీజనల్ జాయింట్ డైరెక్టర్ జారీ చేసిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని నంది అవార్డు గ్రహీత సాహితీవేత్త గుండెల్లి నీలకంఠం డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాతృ భాష తెలుగును ప్రపంచ మేధావులు సైతం మెచ్చుకుంటున్నారు. హైకోర్టు సుప్రీంకోర్టులలో కూడా తెలుగులో తీర్పులను వెలువరిస్తున్న తరుణంలో,ఇలాంటి నిర్ణయం తీసుకోవడం మాతృభాష తెలుగుకు గొడ్డలి పెట్టు లాంటిదని, పీజీ స్థాయి వరకు తెలుగును తప్పనిసరిగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 2020 జాతీయ విద్యా విధానంలో మాతృభాషకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని, ఇటువంటి సందర్భంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ విద్యలో సంస్కృతాన్ని ద్వితీయ భాషగా ప్రవేశపెట్టాలని ఉత్తర్వులు జారీ చేయడం,తెలుగు భాష, సంస్కృతులను కనుమరుగు చేయడమేనని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే ప్రైవేటు కళాశాలలో 99% తెలుగు భాష బోధన జరగడం లేదని,ఈ ఉత్తర్వులతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కూడా తెలుగు పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలుగు భాషలో నే మానసిక వికాసం ఎక్కువ జరుగుతుందని,ఒత్తిడి ఉండదని అన్నారు. " దేశ భాషలందు తెలుగు లెస్స "అన్న శ్రీకృష్ణదేవరాయల మాటలను ఈ సందర్భంగా గుర్తు చేశారు.



తెలుగును పీజీ స్థాయిలో తప్పనిసరిగా అమలు చేయాలని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వి రమణ, మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు అన్న మాటలు వాస్తవం కాదా?అని ప్రశ్నిం చారు.తెలుగును రక్షించే బాధ్యత రెండు తెలుగు రాష్ట్రాల్లో పుట్టిన ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈ సమావేశంలో ఉపాధ్యాయులు రాజ మల్లికార్జున్, దొంతినేని మాధవి,శివరాత్రి శ్రీనివాస్,గోడరాజు,నేరెళ్ల రమేష్ పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో వరి కోనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య - కథలాపూర్**



మండలంలోని పలు గ్రామాల్లో గంబీర్ పూర్ పి ఎ సి ఎస్ ఆద్వర్యంలో వరి కోనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ పూంద్ర నారాయణ రెడ్డి, పి ఎ సి ఎస్ అధ్యక్షుడు దాసరి గంగాధర్ లు ప్రారంభించారు. బొమ్మేన, గంబీర్ పూర్, తాండ్రియాల, తుర్తి గ్రామాల్లో ప్రారంభించి మాట్లాడారు. దళారులను నమ్మి మోసపోవద్దని , రెట్కతులు పండించిన ధాన్యంను ప్రభుత్వం ఎర్పాటు చేసిన కోనుగోలు కేంద్రాలలో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజు, పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ శీలం మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పిడుగు తిరుపతి రెడ్డి, జవ్వాజి చౌదరి,పులి హరి ప్రసాద్, పంజాల సత్యనారాయణ గౌడ్, వాకిటి రాజ రెడ్డి, కారపు గంగాధర్, మట్కం భూమయ్య, గంబీర్ పూర్ పి ఎ సి ఎస్ సి ఇ వో విజయ్, పబ్బ శ్రీనివాస్, నరేష్, రాజేందర్, జాప మధు, రెట్కతులు తదితరులు పాల్గొన్నారు.

## వరిధాన్య కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని చిన్నమెట్ పల్లి,మోహనరావు పేట, గ్రామాల్లో ఈ రోజు ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్, ప్రారంభించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి కొనుగోలు చేసుకోవాలని రైతులకు సూచించారు, దళారీలకు విక్రయించి దళారూల బారీన పడిమోసాలకు గురికావద్దని ఆయన తెలిపారు, రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు కలుగనీయకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు, రైతుల ధైర్యంగా ఉండాలని ఆయన తెలిపారు.

### జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారిని

## కలిసిన ఐకేపీ సెర్ప్ యూనియన్ నూతన కార్యవర్గ సభ్యులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా ఐకేపీ సెర్ప్ యూనియన్ నూతన కార్యవర్గ సభ్యులు జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్ ని, ఎపిడి చరణ్ దాస్ లను మంగళవారం మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతు జిల్లా లో ఐకేపీ సెర్ప్ కార్యక్రమాలు, మహిళా శక్తి కార్యక్రమాల్లో ప్రగతి పథంలో అమలు చేయిస్తూ మహిళ సంఘాల అభివృద్ధి కి పాటు పడటం జరుగుతుందని, ఇలాగే ఈ ఆర్థిక సంవత్సరంలో కూడా అదే స్ఫూర్తి తో విజయవంతం చేస్తామని, అలాగే ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మండల, గ్రామ సిబ్బంది తో కలిసి ఇబ్బందులు లేకుండా పూర్తి చేస్తామని అన్నారు.యూనియన్ అధ్యక్షులు కోల. చక్రవర్తి, ఉపాధ్యక్షులు ఆనం. శంకర్, ప్రధాన కార్యదర్శి పోతు నరహరి, సహాయ కార్యదర్శి దొంతుల. సమత, కోశాధికారి యాచమనేని. రమాదేవి, గౌరవ అధ్యక్షులు వోదెల. గంగాధర్, సలహాదారులు జి. సి. రాజయ్య, ఆర్. చంద్రకళ ఆయా మండలాల ఏపియం లు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి యం.రఘువరణ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



రైతులు తమ ధాన్యన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రా ల్లోనే ధాన్యన్ని అమ్మాలని తద్వారా కనీస మద్దతు ధర పొందాలని జిల్లా గ్రామీణ భివృద్ధి శాఖ అధికారి యం. రఘువరణ్ అన్నారు. మంగళవారం జగిత్యాల రూరల్ మండలం లోని నర్సింగాపూర్, వెల్దుర్తి లో ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది.జిల్లా లో 133 ఐకేపీ కేంద్రాలు ప్రస్తుతం ఏర్పాటు చేయడం జరిగిందని, కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిం దని, గన్ని సంచులు కూడా కేంద్రాలకు పంపియ డం జరుగుతుందని, రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని, అలాగే వారికి సంబందించి ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ ప్రతులు కేంద్రం లో ఇచ్చి భూమి వివరాలు సరి చూసుకోవాలని, అలాగే ట్యాబు లో సీరియల్ టోకెన్ నమోదు చేసుకోవాలని అన్నారు. ఎండాకాలం కాబట్టి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.అలాగే వంజరిపల్లి, జాబితాపూర్, ధర్మా రం గ్రామాల్లో స్థానిక అధికారులచే కొనుగోలు కేంద్రా లు ప్రారంభించ డం జరిగింది. రూరల్ మండల యం.పి.డి.ఓ. రమాదేవి ,మండల ఎపియం వి. గంగాధర్, సి.సి. మరియా, ప్రజాప్రతినిధులు మహేష్, మల్లా ెండ్డి, శేఖర్ రెడ్డి, మల్లేశం. గౌడ్, నరేష్,ప్రవీణ్ గౌడ్, ప్రకాష్, మమత, గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్లు దివ్య, జామున,వి. ఓ. ఏ లు లక్ష్మి, జల, పలువురు రైతులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జై బాబు జై భీమ్ జై సమిధన్ కార్యక్రమంలో పాల్గొన్న జువ్వాడి

**సూర్య ఇబ్రహీంపట్నం**




జై బాబు జై భీమ్ జై సమిధన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జువాడి రాష్ట్ర నాయకులు కాంగ్రెస్ పార్టీ కృష్ణారావు హాజరైనారు. వారు భారత రాజ్యాంగాన్ని రాసిన మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ ఆశయాలను ఆచరిస్తూ ఉన్నతమైన విద్యను అందుకొని ఉన్నతమైన శిఖరాలకు చేరాలని అప్పుడే అందరూ బాగుపడతారని ఈ జై బాపూజీ జై భీమ్ జై సవిధాన్ అనే ప్రోగ్రాం ని కాంగ్రెస్ పార్టీ ప్రతి గడపగడపకు ఈ కార్యక్రమాన్ని తీసుకుపోవాలని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో పార్టీ అధ్యక్షు లు శ్రీకాంత్ రెడ్డి మాజీ ఎంపీపీ నేరల దేవేందర్ మార్కెట్ డీసీసీ మాజీ కార్యదర్శి పిట్ట లింబాద్రి వెంకటాద్రి తరి రామానుజన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుమ్మల్ల రమేష్ రావుల గణేష్ భాస్కర్ రెడ్డి కొనకంటి వెంకటి శంకర్ రెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షులు దూదిగా గంగాధర్ బుర్రి ముత్తన్న వేస్ట్ రాజారెడ్డి ఎడ్పల్లి గంగారెడ్డి నాగేష్ కారం ఇంద్రయ్య దాసరి రంజిత్ సుద్దాల గంగాధర్ వెజ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కోనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

**సూర్య కోనరావుపేట**



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య అన్నారు.మంగళవారం మండలంలోని మామిడిపల్లి కనగర్తి గ్రామాల్లో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను ఫాక్స్ చైర్మన్ బండ నర్సయ్య యాదవ్ తో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు లభిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకో వాలని అన్నారు. రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని కొనుగో లు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో ఏమై నా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని ఎమ్మెల్యే సహకారంతో సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, పాక్స్ వైస్ చైర్మన్ భూంరెడ్డి,మార్కెట్ డైరెక్టర్లు మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్లు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డి, మాజీ సర్పంచ్ అనుపాటి బాపురెడ్డి,నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మా భూములకు పరిహారం ఇచ్చాకే కాలువ పనులు చేయాలని రైతుల నిరసన

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం లోని మల్కాపేట రిజర్వాయర్ ప్యాకేజీ 9 లో భాగంగా కుడి కాలువ ద్వారా చెరువులను నింపేందుకు ప్రభుత్వం మిగిలిన కాలువ పనులను నిర్మాణం చేపట్టింది. ఈ క్రమంలో మల్కాపేట రైతులు చెరువులో ముంపుకు గురవుతున్న తమ భూముల కు నష్టపరిహారం ఇచ్చి పనులను ప్రారంభించాలని అప్పటిదాకా పనులు ఆపివేయాలని డిమాండ్ చేశారు దీంతో ఇరిగేషన్ ఈఈ అమరేం దర్ రెడ్డి, డీఈ లు వచ్చి రైతులతో మాట్లాడారు.చెరువుశిఖం భూములకు పరిహారం ఇవ్వడానికి జీవో లేదని ప్రభుత్వం రైతుల మేలుకోసమే చెరువు నింపాలని ఉద్దేశంతో కాల్వ పనులను చేపట్టడం జరిగిందని వివరించారు. అధికారులుచెప్పిన వినకుండా రైతు నిరసన వ్యక్తం చేశారు. దీంతో పోలీసు బలగాలు కాలువ వద్దకు చేరుకొని సిఐ,ఎస్ఐ లు రైతులకు సర్ది చెప్పారు, ఏదైనా సమస్య ఉంటే కలెక్టర్ కు వినతిపత్రం అందజేసి సమస్యను పరిష్కరించుకోవాలని ఇలాపడం సరికాదని చెప్పారు. వినకుండా అలాగనే ప్రభుత్వ పనులను అడ్డుకుంటే తమ పని తాము చేసుకుంటామని హెచ్చరిం చారు మల్కాపేట ఉర చెరువు నింపితే 40 ఎకరాల భూమి మునిగిపో తుందని ఆ భూములే మా జీవనాధారం అని ప్రభుత్వం మాకు ఉపాధి లేకుండా చేయొద్దని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు కాలువ వద్దనే ఉండగా అధికారుల సమక్షంలో కాలువ పనులు సాగుతున్నాయి.

## ఆదివారం పేటలో జై భీమ్-జై సంవిధాన్

**సూర్య, సెంటినరీ కాలనీ**



అఖిల భారత కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు మల్లిఖ ర్జున ఖర్గే, రాహు ల్ గాంధీ సూచనల మేర కు రాష్ట్ర ఐటీ పరిశ్ర మల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, యువనా యకులు శీను బాబు ఆదేశాల మేరకు రామగిరి మండలం ఆదివారం పేట గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ముందుగా గ్రామంలోని పంచముఖ హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం గ్రామంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ విశిష్టతను వివరిస్తూ ర్యాలీగా వెళ్లి ఉపాధి హామీ ల వద్ద నాయకులు కార్యక్రమ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న, నాయకులు మైదం వరప్రసాద్,ఎల్లే రామ్మూర్తి,బి. వి. స్వామి గౌడ్, బర్ల శ్రీనివాస్, కండె పోచం, మొతుకూరి అవినాష్, కొప్పుల గణపతి, కాటం సత్యం,అరెల్లి కొమురయ్య,మైదం బుచ్చయ్య, వేపచ్చేట్టు రాజేశం, అట్టే తిరుపతి రెడ్డి,పబ్బతి రాధ రెడ్డి,అరెల్లి విజయ సాయిలు, ఎం డి ఇస్మాయిల్, కన్నూరి నర్సింగా రావు,కుర్రే కొమురయ్య గోడిశేల సంతోష్,చెవుల వినోద్, మంథని వెంకటేష్ ఇల్లందుల సంజీవ్,కన్నూరి శ్రీకాంత్, కన్నూరి కిరణ్, మచ్చకుర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.